



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక : 83 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ బుధవారం 31 డిసెంబర్ 2025


# జాడలేని నామినేటెడ్ పదవులు

- నూతన సంవత్సరంలోనైనా 'నజరానా' దక్కేనా?
- అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా అందని పదవీ యోగం..
- ఎదురుచూపుల్లో ద్వితీయ శ్రేణి నాయకత్వం..
- ఆశావహుల గుండెల్లో 'కొత్త' ఆశలు..
- జనవరిలోనైనా జాతకం మారుతుందా?



అక్షరవిజేత ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్/ హైదరాబాద్/అమరావతి :
రాజకీయాల్లో గెలుపు గుర్రం ఎక్కిన తర్వాత, ఆ గెలుపు కోసం రక్తం చెమటోడ్చిన కార్యకర్తలకు, నాయకులకు దక్కే అసలైన గౌరవం 'నామినేటెడ్ పదవి'. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో అధికార పీఠం దక్కినప్పటికీ, క్షేత్రస్థాయిలో పార్టీ కోసం పనిచేసిన ద్వితీయ శ్రేణి నాయకత్వానికి మాత్రం 'పదవీ యోగం' అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. ప్రభుత్వం ఏర్పడి గణనీయమైన సమయం గడుస్తున్నా, నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ ఇంకా 'పరిశీలన' దశలోనే ఉండటం ఆశావహుల్లో తీవ్ర అసహనాన్ని పెంచుతోంది.

**ఎదురుచూపుల భారంతో కార్యకర్తలు**

ఎన్నికల సమయంలో పార్టీ జెండా మోసి, ప్రత్యర్థుల విమర్శలను ఎదుర్కొని, ఆర్థికంగానూ శ్రమించిన నాయకులు ఇప్పుడు తమ వంతు ఎప్పుడు వస్తుందా అని వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. కార్పొరేషన్లు, బోర్డులు, మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీలు ఇలా వందల సంఖ్యలో ఉన్న పదవులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. "పని ఉన్నప్పుడు పలకరించి.. పదవుల దగ్గరకు వచ్చేసరికి వాయిదాలు వేస్తున్నారా?" అనే గుసగుసలు పార్టీ శ్రేణుల్లో బలంగా వినిపిస్తున్నాయి.

2

# ట్రాన్స్‌జెండర్లకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్

తెలంగాణలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సమాజంలో ట్రాన్స్‌జెండర్లు (హిజ్రాలు) కూడా గౌరవప్రదమైన జీవనం సాగించేలా, ఆర్థికంగా సొంత కాళ్లపై నిలబడేలా భరోసా కల్పిస్తోంది. ఇందులో భాగంగా 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి గాను ట్రాన్స్‌జెండర్లకు 100 శాతం సబ్సిడీతో రుణాలు అందించేందుకు ముందుకొచ్చింది. ఈ పథకం ద్వారా అర్హులైన వారికి రూ. 75 వేల వరకు రుణం మంజూరు చేయనున్నారు. ఇది పూర్తిగా సబ్సిడీతో కూడుకున్నది కావడంతో లబ్ధిదారులు తిరిగి చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఏదైనా రంగంలో నైపుణ్య శిక్షణ పొంది, సొంతంగా చిరు వ్యాపారం ప్రారంభించాలనుకునే వారికి ఈ సాయం అందిస్తారు. 18 నుంచి 55 ఏళ్ల వయస్సు ఉన్న ట్రాన్స్‌జెండర్లు ఈ పథకానికి అర్హులని దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్స్ సాధికారిత శాఖ అధికారులు తెలిపారు. హైదరాబాద్ జిల్లాకు సంబంధించి ఈ పథకం కింద 30 స్వయం ఉపాధి యూనిట్లను ప్రభుత్వం కేటాయించింది. ఆసక్తి గల అభ్యర్థులు నాంపల్లిలోని మనోరంజన్ కాంప్లెక్స్‌లో ఉన్న కార్యాలయంలో అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలి. లేదా %షషష.షఎంష్.వశ్రీఖఅస్త్రఖఙ.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. వచ్చే నెల (జనవరి) 31వ తేదీలోపు దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది. అందిన దరఖాస్తులను జిల్లా స్థాయి కమిటీ పరిశీలించి అర్హులైన వారిని ఎంపిక చేస్తుంది. మరిన్ని వివరాల కోసం 9640452773 నంబర్‌ను సంప్రదించవచ్చు.




# ప్రయాణికుల భద్రతే లక్ష్యం



తెలుగు రాష్ట్రాల ప్రజలకు అతిపెద్ద పండుగైన సంక్రాంతి సమీపిస్తున్న వేళ, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ముఖ్యంగా పండుగ సమయంలో అత్యంత రద్దీగా ఉండే హైదరాబాద్%-%విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జనవరి 8వ తేదీ నుంచే హైవేలపై వాహన రద్దీ గణనీయంగా పెరిగే అవకాశముందని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో ప్రయాణికులు సురక్షితంగా, సజావుగా తమ గమ్యస్థానాలకు చేరుకునేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రద్దీ ఎక్కువగా ఉండే రోజుల్లో హైవేలపై మరమ్మతులు లేదా ఇతర కారణాలతో లేన్‌లను మూసివేసే పనులను పూర్తిగా నిలిపివేయాలని సూచించారు. వాహనాల రాకపోకలకు అన్ని లేన్‌లు అందుబాటులో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. ట్రాఫిక్ జామ్‌లను నివారించేందుకు కీలకమైన ప్రాంతాల్లో, జంక్షన్ల వద్ద అదనపు ట్రాఫిక్ పోలీసులను మోహరించాలని మంత్రి ఆదేశించారు. అలాగే, ప్రయాణికులకు స్పష్టమైన సమాచారం ఇచ్చేలా సైన్ బోర్డులు, రాత్రి వేళల్లో కనిపించేలా హై విజిబిలిటీ బారికేడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు సంతోషంగా పండుగను జరుపుకునేలా, వారి ప్రయాణం సాఫీగా సాగేందుకు ప్రభుత్వం పూర్తి బాధ్యతతో పనిచేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# అసెంబ్లీ, మండలిలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లను నియమించిన కేసీఆర్

**-అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా హరీష్ రావు, సబిత, తలసాని -శాసనమండలి ఉపనేతలుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి**

**-మండలి విప్‌గా దేశపతి శ్రీనివాస్‌కు బాధ్యతలు-అసెంబ్లీ శీతాకాల సమావేశాల వేళ కేసీఆర్ కీలక నిర్ణయం**

తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు జరుగుతున్న వేళ, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీ మరియు శాసన మండలిలో పార్టీ తరఫున వ్యవహరించాల్సిన డిప్యూటీ ఫ్లోర్ లీడర్లను ఖరారు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా పార్టీ సీనియర్ నేతలు, మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లను కేసీఆర్ నియమించారు. అలాగే, శాసన మండలిలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిలకు బాధ్యతలు అప్పగించారు. మండలిలో పార్టీ విప్‌గా దేశపతి శ్రీనివాస్‌ను ఎంపిక చేశారు. సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో, ఉభయ సభల్లో పార్టీ వ్యూహాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు కేసీఆర్ ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి



# జాడలేని నామినేటెడ్ పదవులు



**సమీకరణాల చుట్టూనే సందిగ్ధత**

పదవుల భర్తీ ఆలస్యానికి ప్రధాన కారణం సామాజిక సమీకరణాలు మరియు కూటమి/అంతర్గత గ్రూపుల మధ్య సమతుల్యత దెబ్బతినకుండా చూడటమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. కుల సమీకరణాలలో భాగంగా ప్రతి కులానికి సముచిత స్థానం కల్పించాలనే ఒత్తిడి. ప్రాంతీయ ప్రాధాన్యత కారణంగా జిల్లాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలు సిద్ధం అవుతున్నయని కూటమి ధర్మం ప్రకారం మిత్రపక్షాలకు కేటాయించాల్సిన వాటాలపై స్పష్టత లేకపోవడం. ఈ అంశాలన్నీ అధిష్టానానికి సవాల్‌గా మారడంతో ప్రక్రియ ముందుకు సాగడం లేదని తెలుస్తోంది.

**కొత్త ఏడాదిపైనే భారీ ఆశలు**

ప్రస్తుతం ఏడాది ముగుస్తుండటంతో, అందరి దృష్టి 'నూతన సంవత్సరం'పైనే ఉంది. సంక్రాంతి లోపు లేదా జనవరి మొదటి వారంలో నామినేటెడ్ పదవుల తొలి జాబితా విడుదలవుతుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. అధిష్టానం ఇప్పటికే కసరత్తు పూర్తి చేసిందని, ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి గ్రీన్ సిగ్నల్ రావడమే తరువాయని వినిపిస్తోంది. కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు. వారి సేవలను గుర్తించడంలో ఆలస్యం జరిగితే భవిష్యత్తులో పార్టీకి నష్టం కలిగే ప్రమాదం ఉంది. కొత్త ఏడాదిలోనైనా పార్టీ విధేయులకు తగిన గుర్తింపు లభిస్తుందని ఆశిస్తున్నామని ఒక సీనియర్ నాయకుడు తన అభిప్రాయం ను వ్యక్తం చేస్తున్నారు.

**సమయం మించిపోతోంది**

వచ్చే ఎన్నికలకు సమయం ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పట్టు సాధించాలంటే నాయకులకు హోదా అవసరం. అధికారంలో ఉండి కూడా సామాన్య కార్యకర్తగా మిగిలిపోవడంపై ఆశావహులు ఆవేదన చెందుతున్నారు. మరి, ఈ నూతన సంవత్సరం ఆశావహుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుందో లేక 'వాయిదాల పర్వం' కొనసాగుతుందో వేచి చూడాలి.

## గొర్రెలకు నట్టల నివారణ మందులు వేసిన గ్రామ సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డి

అక్షర విజేత గజ్వేల్



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో గొర్రెలు, మేకల పెంపకం దారులు తమ జీవాలకు నట్టల నివారణ మందును తప్పకుండా వేయించాలని గ్రామ సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం పశు సంవర్ధకశాఖ పశువైద్యులతో కలిసి సర్పచ్ కవిత రామ్మోహన్ రెడ్డి గొర్రెలకు నట్టల నివారణకు మందులు వేయడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ గొర్రెలు మేకలు చలికాలాంలో రోగాల బారినా పడకుండా జాగ్రత్త వహించాలని, జీవాలు సుస్తుగా ఉంటే పశు వైద్యులను సంప్రదించాలని జీవాలకు వ్యాధి సోకిన తర్వాత కాకుండా, ముందే పశు వైద్యాధికారుల సలహాలు పాటించి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ పద్మ నగేష్, శ్రీశైలం యాదవ్ కృష్ణ యాదవ్, జంగులు యాదవ్ బాబు యాదవ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వాట్సప్ గ్రూపులో వచ్చేది ప్రతిదీ నమ్మవద్దు.!

### - గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే నన్ను సంప్రదించండి..!!

### -==కేశంపేట గ్రామ సర్పంచ్ బాదేపల్లి రేవతి సురేష్ గౌడ్

అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి :



వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని కేశపేట గ్రామంలో వాట్సాప్ గ్రూప్లో వచ్చింన సమాచారాన్ని నేరుగా తన వార్డు నెంబర్లతో కలిసి పాఠశాలను సందర్శించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ సర్పంచ్ గోపాల్ రావు కి అలాగే గ్రామ ప్రజలకు పాఠశాల విద్యార్థుల తల్లి తండ్రులకు తెలియజేయడం ఏమిటంటే వాట్స్ ఆప్ గ్రూపులో మాజీ సర్పంచ్ గోపాల్ రావు స్కూల్ లో ఫుడ్ బాలేదు దాని వాళ్ళ ఫుడ్ పాయిజన్ అయింది అన్ని పెట్టడం జరిగింది. దానికి తక్షణమే స్పందించి ఈరోజు కేశంపేట నూతన సర్పంచ్ బాదేపల్లి రేవతి సురేష్ గౌడ్ , వార్డు సభ్యులు అలాగే గ్రామ నాయకులతో కలిసి స్కూల్ వెళ్ళి వంట వాళ్ళతో, పాఠశాల ప్రధానోపాధ్యాయులతో ,విద్యార్థులతో ఈ విషయం గురించి పాఠశాల సమస్యల గురించి మాట్లాడి బియ్యం, వంట సామాగ్రిన్ని పరిశీలించడం జరిగింది. దయచేసి గ్రామస్థులకు విద్యార్థుల తల్లి తండ్రులకు మరి ముఖ్యంగా తెలియచేయు విషయం ఏమిటంటే మీకు మీ పిల్లలకు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా గ్రామ సర్పంచ్ బాదేపల్లి రేవతి సురేష్ గౌడ్ దృష్టికి తీసుక రాగలరు. మీ సమస్యకి తక్షణమే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలియచేస్తున్నాము. ముఖ్యంగా నాయకులు ఒక్క విషయం ప్రచారం చేసే ముందు నిజ నిజాలు తెలుసుకుని ప్రచారం చేయాలి. ఏదైనా సమస్య ఉంటే మనం అందరూ కలిసి కూర్చోని మరి చర్చించి మన స్కూల్ కి మన పిల్లలకి మంచి జరిగేలా చర్యలు తీసుకొని విద్యార్థుల బంగారు భవిత కి బాటలు వేద్దాం అంతే కానీ వాట్స్ అప్ గ్రూపులో అసత్య ప్రచారాలు చేసి జనాలను భయ పెడుతూ తప్పు ద్రోవ పట్టించి సమస్యలు సృష్టించకుండా కలిసి అభివృద్ధి పనులు కార్యక్రమాలు చేద్దాం.అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, వార్డ్ మెంబర్లు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## సత్య సువార్త చర్చికి సౌండ్ బాక్స్ బహూకరణ

**-సత్య సువార్త చర్చ్ సంఘం అధ్యక్షులు ముక్కిడి దేవిడ్**
**-ఉపాధ్యక్షులు ఎడమ ప్రశాంత్**

అక్షర విజేత గజ్వేల్ :
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల పరిధిలోని ఎర్రవల్లి లో గల సత్య సువార్త చర్చ్‌కు రుక్మన్న నరేష్ రెడ్డి మంగళవారం నాడు 20 వేల విలువ గల సౌండ్ బాక్స్ ను అందజేయడం గర్వంగా ఉందని సత్య సువార్త సంఘం అధ్యక్షులు ముక్కిడి దేవిడ్ అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎర్రవల్లి సత్యసువార్త సంఘం అభివృద్ధికి తోడ్పడిన ఆయన యొక్క విశ్వాసానికి,అపారమైన హృదయానికి,నిస్వార్థమైన సేవాభావానికి సంఘం సభ్యుల తరుపున కృతజ్ఞతలు తెలిపామన్నారు. ప్రభువు ఆయనను,ఆయన కుటుంబాన్ని ఆశీర్వదిస్తారని,ముందు ముందు ఇలాంటి సేవలు మరిన్ని చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డి,మాజీ సర్పంచ్ మొండి భాగ్య భిక్షపతి,చర్చ్ అధ్యక్షుడు ముక్కిడి దేవిడ్,ఉపాధ్యక్షులు ఎడమ ప్రశాంత్,సంఘం కాపరి శాంతమ్మ,నాయకులు చెన్ రాజ్ పాండరి,వెంకట్ రెడ్డి,ఆంజనేయులు,గణేష్,అజ్జు,నర్సింలు,ఎర్రోలబాబు,సుధాకర్,ముక్కిడి దేవేందర్ రావు,రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు..

### -గోవింద నామస్మరణతో మార్మోగిన వైష్ణవాలయాలు...



అక్షరవిజేత మామడ: ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలం లోని ఆయా వైష్ణవాలయాల్లో ఉత్తరద్వార దర్శన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పొన్కల్ గ్రామం లోని మహాలక్ష్మి గోదా సమేత శ్రీవేంకటేశ్వరాలయం లో ఉత్సవమూర్తులను పూల మాలలతో ప్రత్యేకంగా అలంకరణ చేశారు. వేకువజముకు ముందునుండే విశేష సంఖ్యలో మహిళలు మంగళహారతులతో తరలివచ్చి ఆలయప్రాంగణం లో ఏర్పాటు చేసిన ఉత్తరద్వారం వద్ద వేచివున్నారు. భక్తులు అధికసంఖ్యలో వచ్చి ఉత్సవమూర్తులను,స్వామి వారిని దర్శించుకున్నారు. విశేషంగా తరలివచ్చిన భక్తులకు ఆలయ అర్చక స్వాములు మరింగంటి రామచంద్రాచార్యులు ధనుర్మాసం తిరుప్పావై పాశురాలు ఆలపించి ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ చిట్యాల రాజారెడ్డి,గ్రామాభివృద్ది కమిటీ సభ్యులు ఆలయానికి వచ్చిన భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు ముదస్తుగాచేసి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవడం జరిగింది.

# వెంకటయ్యపల్లి గ్రామ అభివృద్ధి సంక్షేమం లక్ష్యం

### -సర్పంచ్ సక్కరి రామాంజనేయులు





అక్షర విజేత దేవరకద్ర : - గ్రామస్తుల సమన్వయంతో గ్రామ అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగుతానని సర్పంచ్ సక్కరి రామాంజనేయులు అన్నారు. దేవరకద్ర మండల పరిధిలోని వెంకటాయపల్లి గ్రామ సర్పంచ్ సక్కరి రామాంజనేయులు మంగళవారం ప్రజాప్రతినిధుల, నాయకుల అధికారుల ఆశీర్వాదంతో గ్రామంలోని పొంచి ఉన్న విద్యుత్ లైన్స్ గ్రామంలోని వీధిదీపాలు, పునరుద్ధరణ లైట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. గ్రామప్రజల భద్రత, సౌకర్యం లక్ష్యంగా 9,10, వార్డుల్లో ఎన్నికల ఇచ్చిన హామీ మేరకు గ్రామంలో విద్యుత్ సంబంధించిన పనులను కొనసాగించడంతో రాత్రి వేళల్లో గ్రామం మరింత వెలుగులతో విరజిల్లుతూ, భద్రతతో నిలవనుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, సంబంధిత వార్డులకు చెందిన ప్రజలు, గ్రామపెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు.

### -ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు.





అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నందు మంగళవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి నిఖిల్ పంతులు ఆధ్వర్యంలో శ్రీమహావిష్ణు రూపమైన లక్ష్మీనరసింహస్వామికి తెల్లవారుజామున 3 గంటల నుండి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో దేవరశెట్టి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ..... ఆలయాన్ని వైకుంఠ ఏకాదశి సందర్భంగా అందంగా ముస్తాబు చేశామని తెలిపారు. ప్రతినిత్యం ఉండే దక్షిణ ద్వారం మూసివేసి, ఉత్తరముక దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. వందలది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకొన్నట్లు తెలిపారు. ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ చందర్ సింగ్ పోలీస్ సిబ్బందితో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి నిఖిల్, క్లర్క్ శేఖర్, ఆలయ భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్





అక్షర విజేత దేవరకద్ర : - వైకుంఠ ఏకాదశి సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతిలో మంగళవారం తిరుమల శ్రీవారిని తెల్లవారుజామున దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి దర్శించుకున్నారు. వీరితోపాటు తిరుమలలో నగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు

# సదర్మాట్ బ్యారేజీ నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలి

### : బ్యారేజి వినియోగం లోకి వస్తే పద్దెనిమిదివేల ఎకరాలకు సాగునీరు

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

అక్షరవిజేత మామడ:
మండలం లోని పొన్కల్ గ్రామ గోదావరి తీర ప్రాంతం లో నిర్మిస్తున్న సదర్మాట్ బ్యారేజీ నిర్మాణ పనులను మంగళవారం సాయంత్రం రోజున కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బ్యారేజీ నిర్మాణ పనులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, సదర్మాట్ బ్యారేజీ నిర్మాణం దాదాపు పూర్తి అయిపోయిందని తెలిపారు.

మిగిలి ఉన్న సదర్మాట్ బ్యారేజీ నిర్మాణ పనులన్నింటినీ వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా బ్యారేజీ నిర్మాణ పనులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, సదర్మాట్ బ్యారేజీ నిర్మాణం దాదాపు పూర్తి అయిపోయిందని తెలిపారు. మిగిలి ఉన్న చిన్న చిన్న పనులన్నింటినీ వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ బ్యారేజీ వినియోగంలోకి వస్తే దాదాపు పద్దెనిమిదివేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని పేర్కొన్నారు. రైతులకు ఎంతో ఉపయోగకరం అని వివరించారు. ఆయకట్టు రైతులకు అధికారులు బ్యారేజీ నిర్మాణం, ఆయకట్టు వివరాలు మ్యాపుల ద్వారా వివరించారు. పలువురు స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడారు.

బ్యారేజీ పరిశీలనలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సుశీల్, ఇంజనీరింగ్, నీటిపారుదల శాఖల అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగావైకుంఠ ఏకాదశి వేడుకలు

### -ఉత్తర ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు



అక్షర విజేత, పెద్ద శంకరంపేట:
ముక్కోటి ఏకాదశి వేడుకలు పెద్ద శంకరంపేట మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని పెద్ద శంకరంపేటలోని వెంకటేశ్వర ఆలయం భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారిని ఉత్తర ద్వారం దర్శించు కోవడానికి తెల్లవారుజాము నుంచే దేవాలయాలకు భక్తులు పోటెత్తారు. పలు వైష్ణవ ఆలయాలు భక్తజన సంద్రంగా మారాయి. పెద్ద శంకరంపేట లో రామాలయంలో స్వామిని ఉత్తర ద్వారం ద్వారా భక్తులు దర్శించుకున్నారు. ముక్కోటి ఏకాదశి వేడుకలను పురస్కరించుకొని పోలీసులు బందోబస్తు నిర్వహించారు.. ఏకాదశి సందర్భంగా వివిధ ఆలయాలలో నిర్వాహకులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు





# వైభవంగా వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం



అక్షర విజేత దేవరకద్ర : – హిందూ ధర్మంలో అత్యంత పవిత్రమైన పండుగలలో వైకుంఠ ఏకాదశి ఒకటి. ఇది మార్గశిర మాసంలోని శుక్ల పక్ష ఏకాదశిన వస్తుంది. ఉత్తర ద్వారం ద్వారా ముఖ్యంగా వైష్ణవులకు ఈ వైకుంఠ ఏకాదశిన అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉంటుంది.

వైకుంఠ ఏకాదశి ప్రత్యేకతలు ఉత్తర వైకుంఠ ద్వారం ఈ రోజున స్వర్గ ద్వారాలు (వైకుంఠ ద్వారం) తెరుచుకుంటాయని హిందువుల నమ్మకం. ఈ ద్వారం గుండా వెళ్లి భక్తులు దర్శనం చేసుకుంటే మోక్షం లభిస్తుందని ప్రగాఢ విశ్వాసం.

శ్రీమహావిష్ణు కృప ముక్కోటి ఏకాదశి ఈరోజు ఉపవాసం చేసి, విష్ణు నామస్మరణ, విష్ణు సహస్రనామ పఠనం చేస్తే పాపాలు నశించి పుణ్యం లభిస్తుంది ప్రగాఢ విశ్వాసం నమ్మకం. భగవద్గీత బోధన వైకుంఠ ఏకాదశి రోజునే శ్రీకృష్ణుడు అర్జునునికి భగవద్గీత ఉపదేశం చేశాడని కొన్ని సంప్రదాయాలలో విశ్వాసం నమ్మకం.

ఉత్తర ద్వారం దర్శనంతో తిరుమలలో శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈరోజున ఉత్తర ద్వారం తెరవబడుతుంది. ఇది సంవత్సరంలో ఒక్కసారి మాత్రమే కొనసాగుతుంది.

ఉపవాసం, జాగరణ, భక్తులు ఉపవాసం, పాటించి, రాత్రి జాగరణ చేసి భజనలు, కీర్తనలు చేస్తారు. ఈ పవిత్రమైన విశిష్టమైన రోజు దేవరకద్ర నియోజకవర్గంలోని దేవరకద్రలో చెన్నకేశవ స్వామి దేవాలయం, కౌకుంట్ల, వెంకటయ్య పల్లి, బండర్ పల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, చెన్నకేశవస్వామి, గోపనపల్లి, లక్ష్మం పల్లి, పేరూరు, వివిధ గ్రామాలలోని ఆలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో దేవాలయాలు కిక్కిరిసిపోయారు. భక్తిశ్రద్ధలతో స్వామి వారిని దర్శనం చేసుకున్నారు అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# కాగజ్ నగర్లో ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ పట్టణంలోని కిమ్స్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో కొత్తపల్లి వెంకట లక్ష్మీ చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత 25 మంది హాజరుకాగా, వారిలో 8 మందికి కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి శాస్త్రచికిత్స అవసరమని తేలింది. డా. కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి సహకారంతో ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని, ఈ శిబిరం ప్రతి మంగళవారం కొనసాగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆప్టమాలజిస్ట్ శ్రీనాథ్, ఐ క్యాంప్ ఇన్ చార్జి గోపి పాల్గొన్నారు.

# ఏపీడబ్ల్యూజేఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి చంద్రశేఖర్....

గుంటూరు జిల్లా ఇంచార్జ్
గుంటూరు లోక్ సభ నుండి టిడిపి అభ్యర్థిగా 2024లో గెలుపొంది నరేంద్ర మోడీ మంత్రివర్గంలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ (సమాచార శాఖకు) 28వ సహాయ మంత్రిగా పనిచేస్తున్న పెమ్మ సాని చంద్రశేఖర్ చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ సమైక్య 2026 క్యాలెండర్ ను ఏపీడబ్ల్యూజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చల్ల గుండ్ల. రామకృష్ణ చౌదరి , రాష్ట్ర అధ్యక్షులు కాటా రామారావు , ఇంచార్జ్ కారణాటి కోటేశ్వరరావు కేంద్ర సహాయ మంత్రి ఆఫీసులో ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు.

# పాండురంగ ఆశ్రమంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

## -హరే రామ హరే కృష్ణ నామ జపంతో భక్తిపారవశ్యమైన ఆశ్రమం



అక్షర విజేత గజ్వేల్
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం భవనంద పూర్ శ్రీ పాండురంగ ఆశ్రమంలో గత వారం రోజులుగా శతకోటి హరే రామ యజ్ఞం భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు, పరిసర ప్రాంతాలతో పాటు సుదూర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని హరే రామ హరే కృష్ణ నామ జపం చేస్తూ భక్తిని చాటుకుంటున్నారు, మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్న ప్రసాదం అందజేశారు శతకోటి హరే రామ యజ్ఞంలో పాల్గొన్న భావనందపూర్ సర్పంచ్ నరిగే సత్తమ్మ రమేష్,బి ఆర్ ఎస్ నాయకులు,పి ఆర్ టి యు సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్ శర్మ మాట్లాడుతూ అందరికి ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలుపుతూ భావనంద ఆశ్రమంలో శతకోటి హరే రామ నామ యజ్ఞం నిర్వహించడం గొప్ప విషయం అని, రామనామ స్మరణ చేసిన,లిఖించిన పుణ్యం లభిస్తుందని తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి హరే రామ నగర సంకీర్తన చేస్తున్నటువంటి భక్తులు ఒకే దగ్గరికి చేరుకొని శతకోటి హరే రామ నామ యజ్ఞం లోక కళ్యాణార్థం నిర్వహించడం అభినందనీయమని ఇంత మంచి కార్యక్రమములో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం అని ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని అన్నారు

# బారేగుడా గ్రామ పంచాయతీ తొలి గ్రామ సభ నిర్వహణ



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ మండలం బారేగుడా గ్రామ పంచాయతీ లో తొలి గ్రామ సభ మంగళవారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వేణుగోపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఉపసర్పంచ్ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి పలు ముఖ్యమైన తీర్మానాలను ఆమోదించారు. విలాస్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. గ్రామాభివృద్ధి దిశగా సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా నిర్ణయించారు.

# నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా నిర్వహించాలి -సీఐ రాజ్ కుమార్



అక్షర విజేత మరిపెడ:
నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ శాంతియుతంగా, ఆనందంగా నిర్వహించాలని మరిపెడ సీఐ రాజ్ కుమార్ అన్నారు. వేడుకల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్రవర్తించాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. శబ్ద కాలుష్యాన్ని తగ్గిస్తూ, ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని కోరారు.పోలీసు శాఖ నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసిందని, ప్రజలు పోలీసులకు సహకరించాలని సీఐ రాజ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# కాగజ్ నగర్ మున్సిపాలిటీ కార్మికుల సమ్మెకు ఆర్ఎస్పీ మద్దతు





అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు 9వ రోజ సమ్మెకు బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మద్దతు తెలిపారు. బడ్జెట్ లేదని అధికారులు జీతాలు చెల్లించలేమని చెబుతుండటం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర మున్సిపాలిటీల్లో సమస్య లేకపోయినా కాగజ్ నగర్లో మాత్రమే జీతాల సమస్య ఎందుకుందని ప్రశ్నించారు. కార్మికుల జీతాలు, పీఎఫ్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు

# ఆదారసుపల్లి శ్రీధర్ శర్మకు నామప్రచార శిరోమణి పురస్కార ప్రధానం



అక్షర విజేత గజ్వేల్
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం భవనందాపూర్ గ్రామ పరిధిలోని పాండురంగా ఆశ్రమం లో శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని మంగళవారం రోజున వైభావోపేతంగా జరిగాయి. 80 గ్రామాలకు చెందిన భగవత్ సేవా సమాజం శాఖల సమ్మేళనం అద్భుతంగా జరిగింది. శతకోటి హరే రామ యజ్ఞంలో కీలకంగా వ్యవహరించిన ఆదరాసుపల్లి శ్రీధర్ శర్మకు పాండురంగ ఆశ్రమం తరపున "నామప్రచార శిరోమణి" పురస్కారాన్ని ప్రధానం చేశారు. 80 గ్రామాల్లో భగవత్ సేవా సమాజం శాఖలు ఏర్పాటులో కీలకంగా వ్యవహరించారని భక్తులు శ్రీధర్ శర్మ ను కొనియాడారు. ఈ సందర్భంగా 80 గ్రామాల ప్రతినిధులు శ్రీధర్ శర్మ కృషి నీ కొనియాడారు.

# బండర్ పల్లిలోని శ్రీలక్ష్మీ పద్మావతి వెంకటేశ్వర దేవాలయంకు తులం బంగారం

## -జక్లేర్ వాస్తవ్యులు మాదారం కురుమయ్య



అక్షర విజేత దేవరకద్ర : – దేవరకద్ర నియోజకవర్గంలోని బండర్ పల్లి గ్రామంలో ఊక చెట్టు వాగు సమీపంలో గల వెలిసిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవాలయంకు మంగళవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జక్లేరు వాస్తవులు మాదారం కురుమయ్య ఒక తులం బంగారు వెంకటేశ్వర స్వామి ఆలయంకు గ్రామ సర్పంచ్ బత్తుల సుజాత వెంకటేష్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 31 వ అయ్యప్ప స్వామి మహాపూజ

## -పూర్ణాపుష్కలా కలశం ఊరేగింపు-కలశం ఊరేగింపులో పోటీతినా భక్తులు

## -రహదారి పొడవున నీళ్లతో రహదారి శుభ్రం చేసి చాటిన మహిళలు



అక్షర విజేత నారాయణ పేట జిల్లా/ఊట్కూర్
నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి 31 మహాపూజ కార్యక్రమంలో భాగంగా గ్రామ పురావీధుల గుండా నిర్వహించిన పూర్ణాపుష్కలా కలశం ఊరేగింపు అధ్యంతం అత్యంత భక్తి శ్రద్దాలతో కన్నుల పండుగ కొంసాగింది. ఇవాళ ఊట్కూర్ బస్టాండ్ శ్రీ రామ్ ఆంజనేయస్వామి దేవాలయం నుండి గ్రామ పురవీదుల గుండా నిర్వహించిన కలశం ఊరేగింపు కార్యక్రమం డప్పు మేళా తాళల మధ్య వివిధ పాఠశాలల విద్యార్థులు మంగళహారతులతో ఊరేగింపులో పాల్గొనగ,మహిళలు రహదారి పొడవున నిండుకుండాలతో



రోడ్లపై నీరు చల్లి తమ భక్తిని చాటారు.అయ్యప్ప ఉత్సవా విగ్రహాని వాహనం పై ఏర్పాటు చేసి కలశం ఊరేగింపు తో పాటు ఊరేగించడం తో భక్తులు అయ్యప్ప స్వామినీ దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పోటేతారు. ఈ మహాపూజ పూరష్కరించుకొని నిర్వహించిన కలశం ఊరేగింపు లో అధ్యంతం అత్యంత భక్తులతో అయ్యప్ప నామస్మరణ తో ఊట్కూర్ పురవీధులతో మర్మోగాయి. అనంతరం అయ్యప్ప స్వామి మహాపూజ ఘనంగా ప్రారంభమైంది. మహాపూజకు నారాయణపేట మక్తల్ ధన్వాడ దమరగిద్దా నుండి భక్తులు పోటెతారు. బిజ్వార్ నుండి ఆదిత్య పర శ్రీ స్వామి కూడా ఇట్టి మహాపూజ హాజరు అయ్యారు.ఈ మహాపూజ కార్యక్రమం లో భాగంగా సేవ చేసినటువంటి కొందరి భక్తులకు అయ్యప్ప స్వామి బృందం గురు స్వాముల చే ఘనంగా సన్మానిచ్చారు...

# మున్సిపాలిటీ వార్డుల విభజనలో ప్రజ్ఞాపూర్ కు తీవ్ర అన్యాయం.

## -ప్రజ్ఞాపూర్ బీజేపీ యువ నాయకులు సల్ల శ్రీనివాస్



అక్షర విజేత గజ్వేల్:
గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ వార్డుల విభజనలో ప్రజ్ఞాపూర్ కు తీవ్ర అన్యాయం జరిగిందని ప్రజ్ఞాపూర్ బీజేపీ యువ నాయకులు సల్ల శ్రీనివాస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో 20 వార్డులు ఉండగా కొత్తగా మల్లన్న సాగర్ ముప్పు గ్రామాలు ఆర్అండ్ఆర్ కాలనీ ప్రజలు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో విలీనం కావడంతో విస్తరణ పెరిగింది. అందులో భాగంగానే ఆర్అండ్ఆర్ కాలనీ ఓటర్ లిస్ట్ ప్రకారం 15 వేల ఓటర్లు ఉండగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఓటర్లు 33,064 ఉన్నారు. మొత్తం కలిపి 48,064 ఓటర్లు ఉండడంతో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ప్రజలు 30 వార్డులు అవుతాయని ప్రజలకు పరిపాలన సులభంగా అవుతుందని ఆశించారు. కానీ గతంలో ప్రజ్ఞాపూర్ కు నాలుగు వార్డులు ఉన్నప్పటికీ ప్రజ్ఞాపూర్ లో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు చేసిన వార్డుల విభజనతో ప్రజ్ఞాపూర్ కు రెండు వార్డులు మాత్రమే రావడంతో ప్రజలు ఇంక తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటారని ఆవేదన వ్యక్తం చేశారు. గత మున్సిపల్ ఎన్నికల ముందు కంటే ప్రస్తుతం ప్రజ్ఞాపూర్ ఓటర్ల సంఖ్య పెరుగుతుందని ఈసారి నాలుగు వార్డుల కంటే ఐదు లేక ఆరు వార్డులు వస్తాయని ప్రజ్ఞాపూర్ ప్రజలు ఆశించారని వారి ఆశలపై నీళ్లు చల్లారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఇప్పుడు చేసిన వార్డుల విభజన వల్ల ఆర్అండ్ఆర్ కాలనీ ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలియజేశారు. ఇప్పటికైనా వార్డుల పునర్విభజనపై అధికారులు స్పందించి సమీక్ష చేసి పరిపాలనకు ప్రజలకు సౌకర్యంగా అనుకూలంగా ఉండేలా శాస్త్రీయబద్ధంగా వార్డుల విభజన చేయాలని కోరుతున్నాము. లేనియెడల గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని అన్ని పార్టీలను కలుపుకొని అవసరమైతే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని తెలియజేశారు

# గుండెపూడి గ్రామంలో గణంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

అక్షర విజేత మరిపెడ:
మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను భక్తిశ్రద్ధలతో గణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు నిర్వహించి తెల్లవారుజామునే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఆలయంలో వైకుంఠ ద్వారంను ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు ఉపవాసాలు పాటిస్తూ, విష్ణునామస్మరణతో రోజంతా ఆధ్యాత్మిక వాతావరణంలో పాల్గొన్నారు. ఈ పర్వదినం సందర్భంగా గ్రామ ప్రజలు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, గ్రామానికి శాంతి%-%సమృద్ధులు చేకూరాలని శ్రీమన్నారాయణుడిని ప్రార్థించారు.



# గొల్లపల్లి రిజర్వాయర్ ఎవరి ప్రయోజనాల కోసం

**-పాలమూరు రంగారెడ్డి ఏదుల రిజర్వాయర్ కు 1 కిలోమీటర్ దూరంలో కొత్తగా గొల్లపల్లి రిజర్వాయర్**

**-ఎవరి స్వార్థం కోసం? కాంట్రాక్టర్ల స్వార్థం కోసం మూడు గ్రామాల రైతుల భూములు భలిస్తారా**



అక్షర విజేత ఏదుల

గతంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కె ల్ ఐ ప్రాజెక్ట్ అసంపూర్తిగా పూర్తిగా కోంత ప్రాజెక్ట్ కట్టి రిజర్వాయర్ మరిచారు. ఫలితంగా వనపర్తి జిల్లాలోని గోపాల్ పేట్, పాన్ గల్,కోడేర్ మండలాలకు కె ల్ ఐ డి 8 ద్వారా 28000 ఎకరాలకు నీటి కెటాయివులు పెట్టారు కానీ చివరి ఆయకట్టుకు నీరు అందక రైతులు అరిగోస పడ్డారు. అంతేకాక వనపర్తి నియోజకవర్గం లోని పెద్దమందడి, ఘనపూర్ మండలాలు మరిచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కెసిఆర్ నాయకత్వంలో సింగిరెడ్డి నీరంజన్ రెడ్డి గారి చోరువతో కె ల్ ఐ ప్రాజెక్ట్ పెండింగ్లో ఉన్న పనులు పూర్తి చేసి డి 8 కెనాల్ పనులు పూర్తి చేసి ఇటు డి 8 కెనాల్ అయకట్టు (గోపాల్ పేట్,పాన్ గల్,కోడేరు మండలాలకు) మరియు ఘనపూర్ బ్రాచ్ కెనాల్,బుద్దరం బ్రాచ్ కెనాల్ ద్వారా 75000 పైచిలుకు ఎకరాలకు సాగునీరు అందించారు.

కోడేర్ ఇతర గ్రామాలకు నీరు ఇవ్వడం కోసం గొల్లపల్లి ప్రపోజల్ ఉండేది. కానీ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా ఏదుల రిజర్వాయర్ పక్కనే కావడంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల భూములకు నష్టం వాటిల్లకుండా గొల్లపల్లి రిజర్వాయర్ అనేది విరమించుకోవడం జరిగింది.

పక్కలో కిలోమీటర్ దూరంలో ఉన్న ఏదుల రిజర్వాయర్ 100% పనులు పూర్తి అయ్యింది. వనపర్తి జిల్లాకు మరియు కోల్లాపూర్ ప్రాంతానికి 45000 ఎకరాలకు సాగునీరు అందించడం కోసం ఏదుల రిజర్వాయర్ దగ్గర తూము ఓ టి ను నిర్మాణం పూర్తి చేయడం జరిగింది. మొత్తం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో 10 శాతం పనులు పెండింగ్లో ఉన్నవి వాటిని పూర్తి చేసి కాలువలు తోవి, వర్షం నీటికి తోడు ప్రాజెక్ట్ నీరు వదిలితే రైతులకు మేలు జరుగుతుంది. ఇవి ఏవి చేయకుండా ఏవరి ప్రయోజనాల కోసం గొల్లపల్లి రిజర్వాయర్ ముందు తెచ్చారు. మేడకాయ పైన తల కాయ ఉన్న వారు ఎవరూ ఆలోచించరు. దీని వల్ల మూడు గ్రామాల రైతుల భూములు భలిస్తారా కాంట్రాక్టుల ప్రయోజనాలు తప్ప రైతుల ప్రయోజనాలు ఉండవు.

# ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సుధీర్ బాబు.

**-బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ సందర్శన.**




అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యూచర్ సిటీ పోలీసు కమిషనర్ గా మంగళవారం సాయంత్రం సుధీర్ బాబు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా ఆయనను పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. ఈ సందర్బంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నేను నేడు ఫ్యూచర్ సిటీ పోలీసు కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని, రాష్ట్ర అభివృద్ధిని ప్రపంచ దేశాలకు తెలిసేలా ఇటీవల గ్లోబల్ సమ్మిట్ ను నిర్వహించుకోవడం జరిగినదని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా కొత్తగా నాలుగు పోలీసు కమిషనరేట్లను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో భాగంగా నేను ఫ్యూచర్ సిటీ పోలీసు కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర అభివృద్దిలో తమ వంతు బాధ్యతలను నిర్వహిస్తామని అన్నారు. అన్నీ శాఖల సమన్వయంతో పని చేస్తామని, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలో 22 పోలీసు స్టేషన్ లు పని చేస్తాయని, ఈ పోలీసు స్టేషన్ ల అధికారులతో కలిసి టీమ్ వర్క్ తో సమర్థవంతంగా పని చేస్తామని అన్నారు. నాకు ఈ అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఇబ్రహీంపట్నం ఏసిపి నూతన సిపి సుధీర్ బాబుకు స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీ సిపిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటిసారిగా ఇబ్రహీంపట్నం



పోలీస్ స్టేషన్ ను సందర్శించడం విశేషం. త్వరలోనే ఫీచర్ సిటీలో మంచి ప్రదేశంలో పోలీస్ కమిషనరేట్ భవనాంజనేయ నిర్మిస్తామని, ట్రాఫిక్, ఏఆర్, ఎస్ బి మొదలగు విభాగాలను అభివృద్ధి చేసి ఫీచర్ సిటీ అభివృద్ధికి మా వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సైలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ముక్కోటి ఏకాదశి సందర్భంగా మహేశ్వరంలో
# కిటకిట లాడిన దేవాలయాలు

**గోవింద నామాలతో మారుమోగిన దేవాలయాలు-తెల్లవారుజాము నుండే దర్శనం కోసం బారులు తీరిన భక్తులు**

**ఉత్తర ద్వార దర్శనం కోసం క్యూ లైన్ కట్టిన భక్తులు-బాలాజీ వెంకటేశ్వర స్వామి జెన్నాయి గూడ లక్ష్మీనరసింహస్వామి ఆలయాలకు భక్తుల తాకిడి**

**ఫ్యాబ్ సిటీ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి మూడు గంటల సమయం - మహేశ్వరం హనుమాన్ దేవాలయం శివగంగా రాజరాజేశ్వరి ఆలయం**







అక్షర విజేత మహేశ్వరం

ముక్కోటి ఏకాదశి సందర్భంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం, తుక్కుగూడ జిహెచ్ఎంసి జెన్నాయి గూడ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, తుక్కుగూడ ఫ్యాబ్సిటీ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. గత సంవత్సరం కంటే భక్తులు అధిక సంఖ్యలో ఈ సంవత్సరం స్వామి వారిని దర్శించుకున్నారు. ముఖ్యంగా శ్రీ బాలాజీ వెంకటేశ్వర ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది.

తెల్లవారుజామునుండే భక్తులు స్వామివారి దర్శించుకోవాలని ఉత్సాహంతో క్యూ లైన్ కట్టారు శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి మూడు గంటల సమయం పట్టింది. దాదాపుగా రెండు గంటల సమయంలో కూడా భక్తులు క్యూ లైన్ లో ఉన్నారంటే భక్తులు ఏ స్థాయిలో పెరిగారో అర్థం చేసుకోవచ్చు భక్తులు ముఖ్యంగా హరినామ స్మరణ చేసుకుంటూ స్వామి వారిని దర్శించుకున్నారు.

మహేశ్వరంలో ఎక్కడ ఏ దేవాలయం చూసినా భక్తుల రద్దీ కనిపించింది. చిన్న పెద్దలు పిల్లలు అందరూ సంతోషంగా స్వామి వారిని క్యూ లైన్ ద్వారా దర్శించుకున్నారు. అన్ని దేవాలయాలలో ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

# సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

అక్షర విజేత:చిగురుమామిడి

చిగురుమామిడి మండలంలోని సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. ఉదయం 4గంటల నుండి భక్తులు స్వామివారిని ఉత్తర ద్వారం నుండి దర్శించుకునేందుకు బారులు తీరారు. స్వామివారిని పూలతో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా అర్చకులు శ్రీనివాస్ చార్యులు మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తరద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకోవడం అత్యంత పుణ్యఫలమని,సమస్త పాపాలు నశించి,మోక్షం లభిస్తుందని భక్తుల నమ్మకం. పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో క్యూలో గంటలు తరబడి నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధి కురిసి పంటలు బాగా పండాలని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఆలయం వద్ద శ్రమదానం నిర్వహించారు. హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,గ్రామ సర్పంచ్ జంగా శిరీష వెంకటరమణారెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ చోల్లేటి శంకరయ్య,మాజీఎంపీపీ కొత్త వినీత రెడ్డి,పలు గ్రామాల సర్పంచులు కాటం సంపత్ రెడ్డి,బోయిని రమేష్,ఆకవరం భవాని శివప్రసాద్,కొంకట మౌనిక,పీచు సత్యనారాయణ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య,గ్రామ ఉపసర్పంచ్ మెడబోయిన రాజు,జీల సంపత్ యాదవ్,శేషం నరసింహచార్యులు, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# బుగ్గతండాలో పర్యటించిన ఆరుట్ల గ్రామ సర్పంచ్.

**-ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్న మానుపాటి శోభ కుమార్.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

ఆరుట్ల బుగ్గ తండాలో గ్రామ సర్పంచ్ మానుపాటి శోభ కుమార్ సమస్యలను తెలుసుకోవడానికి పర్యటించారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల బుగ్గతండాలోని డ్రైనేజి సమస్యలను ఆరుట్ల గ్రామ సర్పంచ్ మానుపాటి శోభ కుమార్ అడిగి తెల్సుకున్నారు. అక్కడ ప్రజలు మంచినీటి సమస్యను, సెల్ ఫోన్ సిగ్నల్ సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకోచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మంచాల మండల అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ చీరాల రమేష్, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, వార్డు సభ్యులు పున్నం రాము, సాతిరి సత్యం గ్రామ పెద్దలు, మాద్గుల కృష్ణ గౌడ్, నూతనగంటి శేఖర్, యండి.జానీపాష, చిందం జంగయ్య, లాలగారి జంగయ్య, కాట్రోత్ వెంకటేష్, సురేష్, మంకు అంజయ్య, బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు

# శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో పాల్గొన్న భవానందా పూర్ సర్పంచ్ నరిగే సత్తమ్మ, రమేష్



అక్షర విజేత గజ్వేల్ :

శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా వైకుంఠ ఏకాదశి మంగళవారం పాండురంగాశ్రమం లో కార్యక్రమాల వైభావోపేతంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భావానంద పూర్ గ్రామ సర్పంచ్ నరిగే సత్తమ్మ రమేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువత పాండురంగ ఆశ్రమానికి చేరుకొని గురు పుత్రులు అప్పాల సత్యనారాయణ శర్మ విఠల శర్మ రసరాజ శర్మలను ఘనంగా గురువందనం కార్యక్రమం నిర్వహించారు. పాండురంగ స్వామిని భక్తులు ఏకాదశి సందర్భంగా పెద్ద ఎత్తున దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మరుమాముల వెంకటరమణ శర్మ ,అదరాశి పల్లి శశిధర్ శర్మ , అప్పాల మాధవ శర్మ ,చిట్టమైన శంకర్ కుమ్మరిస్వామి ఉప్పరి కరుణాకర్ పుట్ట సతయ్యనారాయణ కానమైన రమేష్ శీను పెద్ద ఎత్తున భావానందపూర్ గ్రామ ప్రజలతోపాటుగా 80 గ్రామాల భగవత్ సేవా సమాజ సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలి:

**-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



అక్షరవిజేత మామడ:జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, ముడి సామాగ్రి, మ్యాన్ పవర్ అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఇప్పటివరకు మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లభించిన అనుమతులు, వివిధ దశల వారిగా నిర్మాణం పూర్తయిన ఇండ్లకు సంబంధించి వివరాలను మండలాల వారిగా సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎక్కడా కూడా ఇసుక కొరత తలెత్తకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపీడీవోలు ఎప్పటికప్పుడు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పర్యవేక్షిస్తూ, నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా చొరవ చూపాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా హౌసింగ్ పిడి రాజేశ్వర్, ఎంపీడీవోలు, గృహ నిర్మాణ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దస్తగిరి పేటలో వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**ఉత్తర ద్వారం ద్వార దర్శించుకున్న బాలాజీ హాస్పిటల్ అధినేత డాక్టర్ సంపత్ కుమార్**



అక్షరవిజేత, తాండూరు

ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని తాండూర్ మండలం దస్తగిరిపేట్ మహా విష్ణు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం తాండూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ మాజీ,మార్కెట్ కమిటీ నాయక్ చైర్మన్ విఠల్ నాయక్ శ్రీ మహా విష్ణు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటుచేసిన ఉత్తర ద్వారా దర్శనం ద్వారా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామి వారి దివ్య ఆశీస్సులతో తాండూర్ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లాలి ఆకాంక్షించారు కార్యక్రమంలో కల్వ శేషు మల్రెడ్డి పటేల్ కోట వెంకటేష్ ఆలయ కమిటీ నిర్వహికులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు



## ఏపీలో న్యూ ఇయర్ సందర్భంగా వైన్ షాపుల సమయం పొడిగింపు

గుంటూరు జిల్లా ప్రతినిధి 30 12 25..డిసెంబర్ 31వ తేదీ మరియు జనవరి 1వ తేదీలలో అర్ధరాత్రి 12 గంటల వరకు వైన్ షాపులు, 1 గంట వరకు బార్లు తెరిచి ఉంచేందుకు అనుమతి ఇచ్చిన ఏపీ ప్రభుత్వం

## ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగుల పదోన్నతుల్లో కీలక మార్పులు.. -ప్రభుత్వం కొత్త విధానం




అమరావతి :..
ఏపీ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగుల పదోన్నతులకు సంబంధించి కీలక విధాన నిర్ణయం తీసుకుంది. ఇకపై డిపార్ట్మెంటల్ ప్రమోషన్ కమిటీ మెరిట్ రేటింగ్ రిపోర్ట్ తో పాటు, వార్షిక రహస్య నివేదికలను కూడా పరిగణనలోకి తీసుకుంటుంది. ఈ కొత్త నిబంధనలు మొదటి స్థాయి గెజిటెడ్ అధికారుల పదోన్నతులకు వర్తిస్తాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం నుండి గత ఐదేళ్లలో నాలుగేళ్ల మెరిట్ రేటింగ్ రిపోర్ట్, వార్షిక రహస్య నివేదికలను ఆధారంగా తీసుకుంటారు.

## ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారి దర్శించుకున్న నలకదొడ్డి టిడిపి గ్రామ అధ్యక్షుడు బత్తిన రాజశేఖర్....



పత్తికొండ
పత్తికొండ:వైకుంఠ ఏకాదశి పర్వదినాన సందర్భంగా పత్తికొండ పట్టణంలోనే వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వాములవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్న పత్తికొండ మండలం నలకదొడ్డి టిడిపి గ్రామ అధ్యక్షుడు బత్తిన రాజశేఖర్ మంగళవారం వైకుంఠ ముక్కోటి ఏకాదశి సందర్భంగా పత్తికొండ పట్టణంలోనే దేవాలయాలని భక్తులతో పోటెత్తాయి ఈ సందర్భంగా బత్తిన రాజశేఖర్ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సమయాల్లో ఉత్తరం ద్వారా భక్తులకు స్వామివారు దర్శమిస్తారని స్వామివారిని కొల్చిన వారికి కొంగు బంగారం అవుతుందని పెద్దలు పురాణాలు శాస్త్రాలు చెబుతున్నాయని అన్నారు.ఏడాదికి ఒకసారి దర్శనం ఇచ్చే వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధతో స్వామివారిని దర్శించుకోవడం కుటుంబాలకు మంచి జరుగుతుందని అన్నారు.

## అంగరంగ వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

గుడ్లూరు,
గుడ్లూరు మండల కేంద్రంలో మిట్టపాలెంలో వేంచేసి ఉన్న రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో గత 14 రోజులుగా వేకువ జామున ధనుర్మాస పూజలు జరుగుతున్నవి.అందులో భాగంగా ఈరోజు ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని నేత్రపురి శ్రీరామసేవక్ సభ్యుల ఆధ్వర్యంలో గుడ్లూరు వాసవి సిస్టర్స్ మరియు గ్రామస్తుల ఆర్థిక సహకారంతో ముక్కోటి ఏకాదశి సందర్భంగా రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి ఉత్తర ద్వారా దర్శన%శీ% వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముందుగా ఆలయ అర్చకులు స్వామివారిని పుష్పాలతో అలంకరించి ఉత్తర ద్వార దర్శనానికోసమై ఆలయ ప్రా%శీ%గాణంలోని అలంకరించిన మండపంలో స్వామివారిని ఉంచి గ్రామం పాడిపంటలతో పసిడి రాశులతో సుభిక్షంగా ఉండాలని ఆశిస్తూ విశేష పూజా కార్యక్రమాలు మరియు నక్షత్ర హారతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చలిని కూడ లెక్కచేయక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి యొక్క ఆశీస్సులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. తదుపరి ఆలయానికి వచ్చిన భక్తులకు శ్రీరామసేవక్ సభ్యులు ప్రసాద వినియోగం చేశారు.

# రైతులంతా సమగ్ర భూ-సర్వేను సద్వినియోగం చేసుకోవాలి..

### - తాసిల్దార్ ఎం. శ్రీనివాసరావు

రేపల్లె
నిజాంపట్నం మండలం రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో రి-సర్వే పై గ్రామ సభను నిజాంపట్నం తాసిల్దార్ ఎం. శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.కార్యక్రమాన్ని ఉద్దేశించి తహసిల్దారు మాట్లాడుతూ రీ..సర్వే నిర్వహణ రైతులకు గొప్ప వరమన్నారు. సుమారు 1923-1924 సంవత్సరంలో బ్రిటిష్ వారు నిర్వహించిన సర్వే ఫీల్డ్ మ్యాపులు ఆధారంగా ప్రస్తుత రెవెన్యూ రికార్డు ఉందని,అయితే ఆ రికార్డుల నందు రైతుల యొక్క భూకమతాలు ఒకరి సర్వే నెంబరు మరోకరికి మార్పు



కాబడి రైతులు అనేక ఇక్కట్లు పాలు అవుతున్నారన్నారు.కొంతమంది రైతులు యొక్క భూములు పొరపాటుగా 22ఏ లిస్టులో నమోదు కాబడ్డాయని,అవన్నీ ఈ సమగ్ర-రీసర్వేలో ప్రక్షాళన జరుగుతుందని అన్నారు. కార్యక్రమములో రి సర్వే యొక్క విధి విధానాలను, సమస్యలు వచ్చిన వెనువెంటనే ఆపిల్ చేసుకునే అధికారము రైతుకు %చీవషంజుఖుజూవతీ% జరిగిందని,అప్పిలేట్ అధికారి నేతృత్వంలో తక్షణమే ఆ గ్రామ పరిధిలోనే సమస్య పరిష్కారం లభిస్తుందని చెప్పారు... ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ఆర్ఐ రెవెన్యూ సిబ్బంది టిడిపి నాయకుడు ఎల్లయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు

## మూడున్నర సంవత్సరాలు అయినా ఊసే లేని టిడిఆర్ బాండ్లు .?.. నష్టపరిహారం.

**93 మంది లబ్ధిదారులు ఎదురుచూపులు.. కూటమి ప్రభుత్వంలోనైనా బాండ్లు అందే నా....!!!!**

బాపట్ల జిల్లా
రేపల్లె పట్టణంలోని అరవపల్లి వెళ్లే రహదారి గంగడి పాలెం రోడ్డు మార్జిన్ ఇరువైపులా 60 అడుగులు అప్పటి ప్రభుత్వంలో అధికారులు ప్రజాప్రతినిధులు దగ్గరుండి 93 మంది గృహ యజమానులు షాపులు వారి ఇల్లు తొలగించి మూడున్నర సంవత్సరాలు అవుతున్నప్పటికీ నేటి వరకు సంబంధిత లబ్ధిదారులకు టిడిఆర్ బాండ్లు గాని నష్టపరిహారం అందకపోవడం శోచనీయమని. బిజెపి సీనియర్ నాయకులు పినపాల సత్యసాయి బాబు.. ఓ బి సి విభాగం స్టేట్ సెక్రెటరీ కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు.. జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి ఎం కృష్ణ ప్రసాద్ నాయకులు అంకిశెట్టి సుబ్రహ్మణ్యం కన్నెగంటి శంకర రావులు. పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. సంబంధిత అధికారులు బాండ్లు జారీ చేసే విషయంలో బాధాకరమని వారు ఆరోపించారు 93 మంది లబ్ధిదారులకు 1 కోటి 94 లక్షల 66 వేల 266 రూపాయలు నష్టపరిహారంగా చెల్లించవలసి ఉన్నదని మూడున్నర సంవత్సరాలుగా కాలయాపన జరుగుతున్నది తప్ప ఎలాంటి చర్యలు అధికారులు తీసుకోకపోవడం పట్ల సంబంధిత గృహ యజమానులు షాపులు వారు తీవ్ర ఇబ్బందులు ఆర్థికంగా పడుతున్నారని వారు పేర్కొంటూ కూటమి ప్రభుత్వంలోనైనా లబ్ధిదారులకు న్యాయం జరిగి నష్టపరిహారం గాని టి డి ఆర్ బాండ్లు గాని అందే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు..

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులతో కిటకిట లాడిన విష్ణు ఆలయాలు

రేపల్లె
:- పవిత్ర ఏకాదశిని పురస్కరించుకొని ఐలవరం శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో తిరుమంజనం సంప్రోక్షణ కార్యక్రమాలు చేశారు తెల్లవారుజామునే స్వామివారి ఉత్తర ద్వార దర్శన కార్యక్రమాలు నిర్వహించారు.. వేణుగోపాలస్వామి దేవస్థానంలో ప్రభాత సేవ ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రధాన అర్చకులు దీవి రఘునాథ చక్రవర్తి తెలియజేశారు సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగర సంకీర్తన సంఘం ఆధ్వర్యంలో నగర సంకీర్తనలు . హరే రామ హరే కృష్ణ నామ సంకీర్తన 24 గంటలు ఏకాహం ముక్కోటి ఏకాదశి సందర్భంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో



పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో మాచర్ల యజ్ఞ నారాయణ కొసనం భాస్కర వెంకటరమణ జొన్నాదుల సాంబశివరావు దీపాల వాసు, గోలి బాబురావు కొడాలి నరసింహారావు చందలూరి సత్యనారాయణ సూర్యావతి తదితరులు పాల్గొన్నారు.. ఇదిలా ఉండగా రేపల్లె పట్టణంలోని ఓల్డ్ టౌన్ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు రైలు పేట పట్టాభి రామస్వామి దేవస్థానం నందు రామ మందిరాల నందు.. తెల్లవారుజామునండి భక్తులు ఉత్తర ద్వార దర్శనం దర్శించుకున్నారు. తిరుమంజనం సంప్రోక్షణ కార్యక్రమాలు అర్చకులు నిర్వహించారు. దీంతో వేణుగోపాల స్వామి దేవాలయాలు ప్రాంగణంలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు కిటకిటలాడారు

## రేపల్లె డెల్టా తీరంలో దట్టంగా కమ్మేసిన. పొగ మంచు .. -వర్షంలా కురుస్తున్న పొగ మంచు

రేపల్లె
గత కొద్దిరోజులుగా రేపల్లె పరిసర గ్రామాల్లో దట్టమైన పొగ మంచు అలుముకుంది రహదారులపై వాహనదారులు వెళుతున్నప్పుడు మంచు కారణంగా ఎదురుగా వస్తున్న వాహనాలు మనుషులు కనిపించక పోవడం తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి ఈ పొగ మంచు కూడా ఉదయం ఐదు గంటల నుండి సుమారు ఉదయం 8.. 9 గంటల వరకు మంచు అలుముకునే



ఉంటుంది రాత్రి సమయంలో విపరీతమైన చలి గాలులు వేస్తూ ఉండడంతో ప్రజలు దగ్గు జలుబు జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారు చలి తీవ్రతను తట్టుకునేందుకు షట్టర్లు మఫ్లర్లు మంకీ క్యాప్ లు ప్రజలు వినియోగిస్తున్నారు ఒకవైపు చలి మరొకవైపు మంచు ప్రభావంతో ద్విచక్ర వాహనదారులు ప్రయాణ సమయంలో రోడ్లపై ప్రయాణిస్తున్న సమయంలో మంచుకు ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక ప్రమాదానికి గురవుతున్నారు అంతేకాకుండా ఈ పొగ మంచు కారణంగా మామిడి చెట్లకు వస్తున్న పూత మాడిపోతుందని మామిడి తోటల రైతులు ఆందోళన చెందుతున్నారు

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 05మందికి, 50,000/- రూపాయల జరిమానా

అక్షర విజేత గజ్వేల్ :
గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, ఎస్ఐ నిరేష్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 05 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా మంగళవారం రోజున గజ్వేల్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ సీ. మనివీర్, ముందు హాజరుపరచగా విచారణ చేసి



(05) మందికి 50,000/- రూపాయల జరిమానా విధించారు ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ యం. మురళి, మాట్లాడుతూ.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం మరియు రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్, విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# అక్రిడిటేషన్ కార్డుల పేరుతో జర్నలిస్టులను విడగొట్ట వద్దు



అక్షర విజేత గజ్వేల్ :
జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 252 ను సవరించాలని టి యు డబ్ల్యూ జే హెచ్- 143,డిమాండ్ చేసింది. అసెంబ్లీ సమావేశాలు నడుస్తూ నేపథ్యం లో జర్నలిస్టుల అక్రెడిటేషన్ ల విషయం పై 252 జీవో సవరణ చేసే విషయాన్ని అసెంబ్లీ లో లేవనెత్తాలని ఉమ్మడి మెదక్ జిల్లా శాసన మండలి సభ్యుడు యాదవ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు గరిదాస్ నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు కనీస హక్కుగా ఇచ్చే అక్రిడిటేషన్ కార్డులను భారీ స్థాయిలో తగ్గిస్తూ, డెస్క్ జర్నలిస్టులకు వేరుగా బ్యూరో జర్నలిస్టులకు వేరుగా రెండు కార్డుల విధానాన్ని తీసుకువచ్చి జర్నలిస్టుల మధ్య విభజన రేఖలు ఇస్తున్న 252 జీవోను వెంటనే సవరించాలని అన్నారు. గతంలో ఉన్న 239 జీవో ఆధారంగా 23 వేల కార్డులు రాగా నూతనంగా తీసుకొచ్చిన జీవోతో 13 వేల కార్డులు తగ్గనున్నాయని నూతనంగా వచ్చిన ఈ జీవోను బట్టి తెలుస్తుందనీ, ఇలా జరిగితే జర్నలిస్టులకు తీరని అన్యాయం ఈ ప్రభుత్వం చేసినట్లు అవుతుందన్నారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ అంశంపై మీరు సభలో చర్చించి ప్రభుత్వానికి మీ ద్వారా తగు సూచన చేసి జీఓ సవరణ విషయంలో జర్నలిస్టు సమాజానికి మద్దతుగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సభ్యులు కరుణాకర్, ఆఖోద్దీన్, రాజు, ప్రవీణ్, మల్లేశం, ఖాదర్ పాషా, మురళి, గణేష్, శంకర్, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి




అక్షర విజేత: హుస్నాబాద్
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభల పోస్టర్లను స్థానిక మోడల్ జూనియర్ కళాశాల వద్ద ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంసాని రాకేష్ మాట్లాడుతూ జనవరి 3,4,5 తేదీలలో శంషాబాద్ లో జరిగే ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభలని విజయవంతం చేయాలని అన్నారు.
తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి విద్యార్థి ప్రతినిధులు, మూడు రోజుల మహాసభల కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర స్థితి గతులు, సంక్షేమ హాస్టల్ల పరిస్థితులు మరియు విద్యారంగ సమస్యలు ఇలా అనేక అంశాలపై చర్చిస్తూ తీర్మానం చేయడంతో పాటు రాష్ట్రంలో జాతీయ విద్యా విధానం అమలుకై కృషి చేస్తున్నామని అన్నారు. ఈ మూడు రోజుల కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులతో రాబోవు సంవత్సరపు కార్యక్రమాల గురించి తీర్మానాలు ప్రవేశపెట్టడం ఆమోదించడం లాంటి చర్చలు చేయడం జరుగుతుందని అన్నారు ఈ యొక్క రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి అంజి. కళశాల కార్యదర్శి నిఖిల్.వర్షిత్,సుమంత్ సూచిత్ర,దీపిక,తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా సర్వసభ్య సమావేశం

ఉమ్మడి వరంగల్ జిల్లా డిసెంబర్ 30
హనుమకొండలోని సమీకృత జిల్లా కార్యాలయ భవనంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా సర్వసభ్య సమావేశం జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు శ్రీమతి స్నేహ శబరీష్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. సమావేశానికి ముందు జిల్లా కలెక్టర్ పాలకవర్గ సభ్యులతో కలిసి రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు జీన్ హెన్రీ డ్యూనాంట్, రక్తదాన ఉద్యమ పితామహులు కార్ల్ ల్యాండ్‌స్టైనర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా 2022%-%23 నుంచి 2024%-%25 వరకు వార్షిక నివేదికలు, ఆడిటెడ్ ఖాతాలు, రాబోయే సంవత్సరానికి ఆదాయ%-%వ్యయ అంచనాలను వివరించారు. వార్షిక నివేదికలు, 2025%-%26 బడ్జెట్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని, పాలకవర్గం చేపట్టిన కార్యక్రమాలను అభినందించారు. భవిష్యత్తులో కూడా రెడ్ క్రాస్ కార్యకలాపాలకు తన సహకారం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. శాశ్వత సభ్యులు మరింత చురుకుగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. అనంతరం




రెడ్ క్రాస్ ప్యాట్రన్లను జిల్లా కలెక్టర్ మరియు పాలకవర్గ సభ్యులు శాలువాలతో సన్మానించారు. సమావేశంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు, అధికారులు, ప్యాట్రన్లు, శాశ్వత సభ్యులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిజాంపేట పోలీసుల సూచన.

**ఒక్క రోజుతో కాదు జీవితం..-నూతన సంవత్సరంలో కావొద్దు విషాదం.**

**మద్యం సేవించినా.. ట్రిపుల్ రైడింగ్ చేసిన కఠిన చర్యలు తప్పవు -ఎస్ఐ రాజేష్.**




నిజాంపేట్. 30 డిసెంబర్.
ముగింపు సంవత్సరంలో మద్యం సేవించి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని, నూతనంలో సంవత్సరంలో చిందులు వేసి విషాదం చేసుకోవద్దని ఎస్సై రాజేష్ పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా యువకులకు ప్రజలకు ముగింపు సంవత్సరంలో ప్రమాదాల బారిన పడవద్దని పోలీస్ శాఖ పిలుపునిచ్చింది. అనంతరం మాట్లాడుతూ రోడ్లపై డిజె సౌండ్ పెట్టుకొని చిందులు వేయరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ఒకవేళ మద్యం సేవించి వాహనాలు నడిపినట్లు గుర్తిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించి నూతన సంవత్సరాన్ని శాంతియుతంగా సురక్షితంగా వేడుకలు జరుపుకోవాలని ఈ విధంగా సూచించారు.

# తెలంగాణ రాష్ట్ర గోపా స్వర్ణోత్సవాలకు ఘనంగా ఆరంభం

**-ముఖ్య అతిథిగా పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్**

**భవిష్యత్తులో గౌడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని వక్తల అభిప్రాయం**






ఉమ్మడి వరంగల్ జిల్లా డిసెంబర్ 30హైదరాబాద్ (కాచిగూడ):
తెలంగాణ రాష్ట్ర గోపా స్వర్ణోత్సవాలు ఇటీవల కాచిగూడలోని మాధ్యం అంజయ్య హాల్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. రాష్ట్రంలోని 33 జిల్లాల పీఎస్టీలు, జిల్లా ప్రతినిధుల నమోదు అనంతరం జరిగిన ఈ కార్యక్రమానికి గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ అధ్యక్షత వహించారు. గోపా ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాస్ గౌడ్ స్వాగతోపన్యాసం చేశారు. ఉదయం సమావేశానికి ముఖ్య అతిథులుగా పిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్, జస్టిస్ ఈశ్వరయ్య, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, బీసీ కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మి గౌడ్ హాజరయ్యారు. వీరంతా కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, గౌడ కులస్తులు ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కుల సంఘాల మధ్య సమన్వయ బాధ్యతను గోపా తీసుకోవాలని, గీత కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని సూచించారు. గీత కార్మిక కుటుంబాల్లోని నిరుపేద పిల్లల విద్య కోసం ఆర్థిక సాయం అందించాలన్నారు. గీత కార్మికులకు ఇన్సూరెన్స్ వర్తింపజేసి, ప్రమాదవశాత్తు మరణిస్తే ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఏర్పాటు చేయబోయే సంక్షేమ నిధికి తాను రూ.10 లక్షలు విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. త్వరలో నిర్మించనున్న రాష్ట్ర గోపా భవనానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయిస్తానని తెలిపారు. గోపా సభ్యులకు హెల్త్ కార్డులను కూడా విడుదల చేశారు. అనంతరం గోపా రాష్ట్ర కోశాధికారి మొగిలి రఘునాథ్ గౌడ్ ఆర్థిక నివేదికను సమర్పించారు. లంచ్ విరామం అనంతరం జరిగిన మధ్యాహ్న సమావేశానికి మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె సర్దార్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడారు. గౌడ కులానికి చెందినవారమని గర్వంగా చెప్పుకోవాలని, గ్రామస్థాయిలో ఐక్యత పెంపొందించాలని, అన్ని కులాలతో సత్సంబంధాలు కొనసాగించాలని సూచించారు. గీత కార్మికులకు భూమి కేటాయింపులు



ఎక్కడైనా నిలిచిపోయి ఉంటే ముఖ్యమంత్రితో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. అలాగే గోపా రాష్ట్ర కమిటీని సన్మానిస్తూ, గోపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముంజ వెంకట్రాజం గౌడ్ను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కోడూరు సత్యనారాయణ గౌడ్, బీసీ కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మి గౌడ్, గోపా ఉపాధ్యక్షులు చెక్కిళ్ల మధుసూదన్ గౌడ్, యాదగిరి గౌడ్, ముద్దగొని రామ్మోహన్ గౌడ్, ఆనంద్ గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు బైరి లక్ష్మీనారాయణ గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు చీరరాజ్ గౌడ్, రాముగొని సుధాకర్ గౌడ్‌తో పాటు 33 జిల్లాల పీఎస్టీలు, జిల్లా కార్యవర్గ సభ్యులు, కుల పెద్దలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. దాదాపు 1500 మంది హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేశారు.

# కళాజాతర ద్వారా బ్యాంక్ సేవల గురించి అవగాహన కార్యక్రమం

నిజాంపేట్. 30 డిసెంబర్.



నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో మంగళవారం రోజున నిజాంపేట బ్రాంచ్
తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నాబార్డ్ సౌజన్యం కోసం ఆర్థిక అవగాహన సదస్సు నస్కల్ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కళాజాతి బృందం తో బ్యాంక్ మేనేజర్ రాజకుమార్ మాట్లాడుతూ బ్యాంకు సేవలపై, ఇన్సూరెన్స్, ప్రైవేటు బ్యాంకుల లో జరిగే మోసాలు సైబర్ మోసాలు రైతులకు, పంట రుణాలు, తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలి, ప్రతి ఒక్కరూ ఖాతాలు ఉన్న అందరు కూడా ఇన్సూరెన్స్ లు చేసుకోవాలి అని, నిజాంపేట్ బ్రాంచ్ మేనేజర్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కళాజాతి బృందం మరియుఛానల్ మేనేజర్ వెంకటేష్ బ్యాంకు మిత్ర పిట్ల మౌనిక పాల్గొన్నారు.

# కామారెడ్డి నుండి నిజాంపేట వరకు బస్సు పునరుద్ధరణ గురించి వినతి పత్రం అందజేత

నిజాంపేట్. 30 డిసెంబర్.



నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామ నూతన సర్పంచి నాతి అంజమ్మ లక్ష్మా గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు కలిసి మంగళవారం రోజున కామారెడ్డి ఆర్టీసీ డిపోకు వెళ్లి డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. అందుకు డిపో మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ గతంలో రోడ్డు బాగు లేనందున నిలుపుదల చేశామని రోడ్డు బాగు అయ్యిందని తెలుపుతున్నారు కనుక బస్సు పునరుద్ధరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాతి లక్ష్మా గౌడ్, దేశెట్టి లింగం, వార్డు సభ్యులు ఎండి రహీం, ఎండి షానమాదు, మద్దికుంట శ్రీనివాస్, మెట్టు వెంకట్, నాతివంశీ, సద్దాం, పాకాల దేవరాజు, కమ్మరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా యాప్ పైన రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

**- రైతులు దేనికోసం ఆందోళన చెందొద్దు**

నిజాంపేట్. 30 డిసెంబర్.



రైతులు దేనికోసం ఆందోళన చెందొద్దు అంటూ నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ రైతు వేదిక లో మంగళవారం రోజున వ్యవసాయ అధికారులు మాట్లాడారు అంతేకాక యూరియా అప్ గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ డి ఎ రాజనారాయణ మాట్లాడుతూ రైతులు యూరియా గురించి ఆందోళన చెందవద్దని ప్రభుత్వం నూతనంగా ఒక యాప్ తీసుకురావడం జరిగిందని అందుగురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. యూరియా అప్ ద్వారా రైతులు ఇంటి నుండే తమ సెల్ ఫోన్ ద్వారా యూరియా బస్తాలను బుక్ చేసుకొని తమ విలువైన సమయాన్ని ఇతర పనులకు ఉపయోగించుకోవచన్నారు.ఓ టి పి ఇందులో విధానం ప్రవేశ పెట్టడం జరిగింది. రైతులు వాళ్లు వేయబోవు పంటలను ఇందులో పేర్కొనాలి. అలాగే తమకు అందుబాటు లో ఉన్న షాపులలో యూరియా ను బుక్ చేసుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏవో సోమలింగారెడ్డి. ఏ ఈ ఓ లు శ్రీలత, శ్రీనివాస్ నాతి లక్ష్మా గౌడ్, ఉప సర్పంచ్ దేవరాజ్, వార్డు సభ్యులు రహీం, డిబిఎఫ్ సంజీవ్, మద్దికుంట శ్రీనివాస్, సలీం, వెంకట్,
రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దావీదు జన్మదిన వేడుకలు

రేగోడ్)
రేగోడ్ మండలం టీ లింగంపల్లి గ్రామ యువ నాయకులు.ఎన్ ఎస్ యు ఐ గ్రామ అధ్యక్షులు మేతరి దావీదు పుట్టిన రోజు వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ శ్రేణులు మరియు గ్రామ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ రామావత్ భీమి బాయి వినోద్ కుమార్ కు ఘన సన్మానం

జహీరాబాద్)



కోహిర్ మండలంలోని పిచేర్యాగడి తాండ నూతన సర్పంచ్ సర్పంచ్ రామావత్ భీమి బాయి వినోద్ కుమార్,లకు పిచేర్యాగడి గ్రామ మాజీ సర్పంచ్ గడ్డం.జెట్టేయ్య,మనవడు కోహిర్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అవినాష్,తమ ఫ్యామిలీతో కలిసి గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం నాడు పిచేర్యాగడి తాండ సర్పంచ్ రామావత్ భీమి బాయి - వినోద్ కుమార్,ను పులమాల శాలువాతో ఘనంగా సత్కారించి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..తాండ ప్రజలకు మంచి సేవలు అందించి మండలంలో తాండ పేరు మొట్ట మొదటి స్థానంలో ఉంచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఓంకారు మాడివాల్

జహీరాబాద్)
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను బుధవారం హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన జహీరాబాద్ బిఆర్ఎస్వీ సీనియర్ నాయకులు ఓంకార్ మాడివాల్, ఈ సందర్భంగా ఓం కారు మాడివాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్టం అభివృద్ధి కేవలం బి అర్ ఎస్ తో నే సాధ్యం అన్నారు. బి అర్ ఎస్ పార్టీ అధికారం లో ఉన్నపుడు ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. మళ్ళీ సీఎం కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలి అని కోరుకుంటున్నారు అన్నారు.



# ఘనంగా విజయలక్ష్మి జన్మదిన వేడుకలు

జహీరాబాద్



సంగారెడ్డి జిల్లా తెలంగాణ వికలాంగుల వేదిక జిల్లా నాయకురాలు బరుర్ విజయలక్ష్మి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా కేకు కట్ చేసి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ వికలాంగుల వేదిక జిల్లా అధ్యక్షులు రాయికోటి నర్సిములు, కుటుంబ సభ్యులు సతీష్ ప్రియాంక సంగారెడ్డి జిల్లా ప్రముఖ అడ్వాకెట్ మరియు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్ సంతోష్ నియామకం

సంగారెడ్డి)



సంగారెడ్డి జిల్లా లో నారాయణ ఖేడ్ అనే మారుమూల ప్రాంతానికి చెందిన బహుజన ఉద్యమకారుడు ఉపాధ్యాయుడు ఎన్. సంతోష్ ను ఎస్సి ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి గా నియమించడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు కొంగల వెంకట్ ఈ నియామక పత్రం అందజేశారు.. జిల్లాలో అనేక సంవత్సరాలుగా ఉపాధ్యాయ ఉద్యమాలు చేస్తు మరొక పక్కన దళిత ఉద్యమాలను చేయడం జరిగుతుంది.ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ, నా మీద నమ్మకంతో నన్ను రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు కొంగల వెంకట్ ప్రధాన కార్యదర్శి చవాన్ సుభాన్ సింగ్ ఎస్సి ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెద్దాపురం దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి పవార్ హీరా లాల్ లకు ధన్యవాదములు తెలిపారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

వాజేడు)



వాజేడు మండలం ములుగు జిల్లా ధర్మవరం గ్రామంలో గార నర్సమ్మ నిరుపేదరాలు చనిపోవడం జరిగింది గతంలో భర్త ఆ తర్వాత కుమారుడు శివాజీ మరణించాడు.బుధవారం అనారోగ్యంతో గార నర్సమ్మ చనిపోవడం జరిగింది దహన ఖర్చుల నిమిత్తం ధర్మవరం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కాక సుమతి ఆధ్వర్యంలో 5900/- రూపాయలు కూతురికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గౌరారపు సర్వేశ్వరరావు. అల్లి నరేష్. గౌరారపు జయంత్. సాయి కిరణ్. ముక్కెర. నగేష్ బొల్లె నాగేశ్వరరావు. లింగాల శ్రీనివాసరావు. గార సత్యనారాయణ. కార్యకర్తలు పాల్గొన్నారు.

# చావులోనూ అందరి గుండెల్లో నిలిచిన హెడ్ కానిస్టేబుల్

చేర్యాల,డిసెంబర్31



సిద్దిపేట జిల్లా చేర్యాల పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తించిన పొన్నమల్ల నరేందర్ ఇటీవలే గుర్జకుంట క్రాసింగ్ వద్ద కుక్క అడ్డు రావడంతో రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు తగలగా అపోలో హాస్పటల్ కి తరలించగా బ్రెయిన్ డెడ్ అయి నిన్న తుది శ్వాస విడిచారు.ఆయన చనిపోయేంతవరకు పోలీస్ డ్యూటీ నిజాయితీగా చేయడం,మరణంలో కూడా తన అవయవాల దానంతో నలుగురి ప్రాణాలను నిలిపి అందరి గుండెల్లో నిలిచాడు.రోడ్డు ప్రమాదం తన ప్రాణం తీసినా,ఆయన భార్య రుక్మిణి అలాగే కుటుంబ సభ్యులు తీసుకున్న గొప్ప నిర్ణయం మృత్యువును ఓడించింది.మంగళవారం దహన సంస్కారాలు జరగగా పలువురు రాజకీయ నాయకులు మృతదేహానికి పూలమాలవేసి సంతాపం తెలిపి,కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జి ఎం అర్

నారాయణఖేడ్)



నారాయణ ఖేడ్ మండలం చందర్ నాయక్ తండ మాజీ సర్పంచ్ పున్లిక్ కుమారుని జన్మదిన వేడుకల్లో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి చిరు కానుకను అందించిన జి ఎం అర్ ఫౌండేషన్ చైర్మన్ బి అర్ ఎస్ పార్టీ నాయకులు గుజ్జపు మచ్చేందర్ వారితోపాటు కృష్ణాపూర్ మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, సీతారాం తండ మాజీ సర్పంచ్ రాజు నాయక్,బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బసవరాజు పటేల్,బి అర్ ఎస్ యువ నాయకులు కార్తీక్,సిద్దు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అశ్రునివాళుల మధ్య పోలీస్ నరేందర్ అంత్యక్రియలు పూర్తి

(ప్రతినిధి సిద్దిపేట)



సిద్దిపేట జిల్లా ప్రశాంత్ నాగర్ లోని వైకుంఠ ధామంలో పోలీస్ నరేందర్ అంత్యక్రియలు జరిగాయి.పోలీస్ నరేందర్ పార్థివ దేహానికి పులమతో నివాళులు అర్పించి శవయాత్రలో పాల్గొన్న నారాయణఖేడ్ బహుజన సిద్ధాంత కర్తలైన వై. పండరి, కులవివక్ష పోరాట సమితి సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కొఠారి నర్సింలు, ఆంధ్రప్రభ దినపత్రిక రిపోర్టర్ గౌతమ్ సిద్దు, పెన్ గన్ న్యూస్ రిపోర్టర్ లక్ష్మణ్,అనుముల తుకారాం , నర్వ మాణిక్యం, నవీన్, నారాయణ, రాములు, బెతయ్య, పొట్టి ప్రవీణ్, అంజిగౌడ్, భీమ్ సేన, తుకారం తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి దండాలు ఉత్తర ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు

మెదక్ జిల్లా ,డిసెంబర్ 30, పెద్ద శంకరంపేట మండల్



ముక్కోటి ఏకాదశి వేడుకలు మెదక్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని పెద్ద శంకరంపేటలోని వెంకటేశ్వర ఆలయం భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారిని ఉత్తర ద్వారం దర్శించు కోవడానికి తెల్లవారుజాము నుంచే దేవాలయాలకు భక్తులు పోటెత్తారు. పలు వైష్ణవ ఆలయాలు భక్తజన సంద్రంగా మారాయి. పేట లో రామాలయంలో స్వామిని ఉత్తర ద్వారం ద్వారా భక్తులు దర్శించుకున్నారు. ముక్కోటి ఏకాదశి వేడుకలను పురస్కరించుకొని పోలీసులు బందోబస్తు నిర్వహించారు.. ఏకాదశి సందర్భంగా వివిధ ఆలయాలలో నిర్వాహకులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు..

# ప్రజలకు సేవ చేయడమే మా ప్రధాన లక్ష్యం

## -కొల్లూర్ సర్పంచ్ చింతల్ గట్టు శివరాజ్

ఝరాసంగం)

ప్రజలకు సేవ చేయడమే తమ ప్రధాన లక్ష్యం అని కొల్లూర్ సర్పంచ్ చింతల్ గట్టు శివరాజ్ అన్నారు.బుధవారం కొల్లూర్ గ్రామం లో లో 4వ వార్డులో పాత హ్యాండ్ పంప్ బోర్ బావిలో సింగిల్ ఫ్యూస్ మోటర్ వేయించి రి బోర్ చేసి ప్రజలకు దాహన్ని తీర్చడానికి బోరును బాగు చేసి త్రాగు నీరు అందియడం జరుగుతుంది అని సర్పంచ్ శివరాజ్ అన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ స్థానిక వార్డు సభ్యులు తో కలసి బోరును ప్రారంభిచారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల వల్లే నేడు ప్రజలు తమకు పట్టం కట్టి గెలిపించి ప్రజలకు సేవ చేయడానికి అవకాశం ఇచ్చారన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు...ఇట్టి కార్యక్రమములో గ్రామ సర్పంచ్ శివరాజ్ మరియు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంధి, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.





# వాడబలిజల ఐక్యమత్యమే మహా బలం..!



వాజేడు

భారీ బహిరంగ సభకు హాజరైన తెలంగాణ వాడబలిజ రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్ మహారాష్ట్ర రాష్ట్రం,గచ్చిరోలి జిల్లా,సిరవంచ మండలంలో బుధవారం జరిగినటువంటి భారీ బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర వాడబలిజ కమిటీ, జిల్లా కమిటీ,మండల కమిటీ సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా తెలంగాణ వాడబలిజ అధ్యక్షులు మాట్లాడుతూ,ముందుగా తెలంగాణ రాష్ట్రం నుండి మమ్మల్ని అందరినీ భారీ బహిరంగ సభకు ఆహ్వానించడం పట్ల ఆనందంగా ఉందన్నారు.మహారాష్ట్ర వాడబలిజ సంఘం రాష్ట్ర కమిటీ వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ..మనమంతా ఐక్యతగా ఉండాలని,ఈ ప్రాంతానికి మంచి పేరు ఉందని,సిరివంచతో మాతెలంగాణ రాష్ట్రానికి కూడా ఎంతో అనుబంధం ఉన్నదన్నారు. బ్రిటిష్ కాలం నుండి కూడ సిరివంచ తాలుకాగా మా భద్రాచలం నుండి ఈప్రాంతమంతా కూడ సిరివంచ తాలుకలో ఉందని మాపెద్దలు చెప్తూ ఉండేవారు.సిరువంచకు,తెలంగాణకు,మహారాష్ట్ర అలాగే మూడు రాష్ట్రాల్లో ఉన్నటువంటి వాడ బలిజలంతా కలిసికట్టుగా ఉంటే గొప్ప బలం ఉంటుందని,విడిపోతే బలహీన పడతామని,కష్ట సమయాల్లో ధైర్యాన్నిస్తుందని,మనమంతా కలిసికట్టుగా ఉంటే విజయానికి మార్గం చూపుతుందన్నారు.సభా ప్రాంగణంలో చిన్నారులు నృత్యాలతో అలరించారని,ఎటువంటి సమస్య వచ్చినా తెలంగాణ రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం తరఫున ముందుంటామని తెలిపారు.వాడ బలిజల ఐక్యత వర్ధిల్లాలి, జై వాడబలిజ జై జై వాడబలిజ అంటూ నినాదాలతో సభ ప్రాంగణమంతా హొరెత్తించారు.ఈ కార్యక్రమంలో వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్,అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు,ఉపాధ్యక్షులు గార ఆనంద్, వ్యావస్థాపకులు డేనార్జన్ సీనియర్ నాయకులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోట ప్రశాంత్,అల్లిసూరిబాబు,కొప్పుల రఘుపతిరావు, ములుగుజిల్లా ఉపాధ్యక్షులు గార తిరుపతి, మండల అధ్యక్షులు గార నాగార్జునరావు,వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్ మండల అధికారి ప్రతినిధి బొల్లె నారాయణ,కోశాధికారి పానేం సురేష్, గౌరారపు రాంప్రసాద్,గార సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ కు ఘనంగా సన్మానం



రాయికోడ్ 30డిసెంబర్)

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మోరట్గా గ్రామానికి నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన లక్ష్మణ్ రావ్ పాటిల్ ను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన రాయిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ శ్రీనివాస్ పాటిల్, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాశి రవి కుమార్ పాటిల్ ఈ కార్యక్రమం లో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

## -సర్పంచ్ రాజు

జోగిపేట్).



గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని లింగంపల్లి సర్పంచ్ రాజు అన్నారు. అందోల్ నియోజకవర్గ%శీ% చౌటకూర్ మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో మంగళవారం ఎల్ఈడి బల్బులు నూతన సర్పంచ్ సమక్షంలో బిగించారు. గత కొన్ని నెలల నుండి కొన్ని కాలనీలలో వీధి దీపాలు లేక అంధకారంలో ఉన్నాయని, గ్రామ సర్పంచిగా ఎన్నికైన తర్వాత అభివృద్ధి , హామీల అమలులతోపాటు గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజల, ప్రజా ప్రతినిధులు, అందరి సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు,

# ఉపాధి హామీ పనుల ను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ కుమ్మరి నవనీత

పుల్కల్ (ప్రతినిధి)



ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సర్పంచ్. మండల పరిధిలో గంగోజిపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ కుమ్మరి నవనీత అశోక్ ఉప సర్పంచ్ తస్లీమ్ బేగం సత్యానందం వార్డ్ మెంబర్ల సమక్షంలో పనికి ఆహార పథకంలో భాగంగా ఉపాధి హామీ పనులను ప్రారంభించడం జరిగింది. ఇట్టి పనులకు గ్రామ సర్పంచ్ శ్రీకారం చుట్టారు. ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలు సంబంధిత ఈజిఎస్ క్షేత్రసాయి సహాయకుడి దగ్గర తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు రాజగౌడ్ ప్రసాద్ యాదయ్య శేఖర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు పాల్గొనడం జరిగింది.ద

# నారాయణఖేడ్లో ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## విద్యార్థి ఉద్యమాల సారథి భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)

నారాయణ ఖేడ్)



ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవాలు నారాయణఖేడ్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం జెండాను డివిజన్ కార్యదర్శి స్వరాజ్లి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యకులు కిందిదొడ్డి సతీష్ మాట్లాడుతూ.... (ఎస్ఎఫ్ఐ) భారత విద్యార్థి ఫెడరేషన్ 1970 డిసెంబర్ 28,29, 30 తేదీలలో కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలో ఏర్పడి దేశ వ్యాప్తంగా అత్యధిక సభ్యత్వం నమోదు చేసుకున్న ఏకైక విద్యార్థి సంఘం ఏదైనా ఉందంటే అది కేవలం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం అన్నారు. స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యం కై చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదంతో ముందుకెళ్తున్న విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు. ఈ దేశంలో కావచ్చు, రాష్ట్రంలో కావచ్చు విద్యార్థుల సమస్యల పట్ల నిరంతరం అధ్యయనం చేస్తూ సమస్యల పరిష్కారం దిశగా వెళు ‿ందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాఅన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వెంటనే మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులకు రావలసిన కాస్మోటిక్ చార్జ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు.అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి స్వరాజ్, అధ్యక్షులు లక్ష్మణ్, నాయకులు కృష్ణ, రంజిత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# నాగల్ గిద్ధ రూట్ ఆటో స్టాండ్ ఏర్పాటు చేయాలి

నారాయణ ఖేడ్)



నాగల్ గిద్ధ రూట్ ఆటో స్టాండ్ ఏర్పాటు చేయాలి అని సిఐటియు తరుపున డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ నారాయణఖేడ్ మండల కేంద్రంలో నాగల్గిద్ద రూట్ లో బస్టాండ్ పక్కన ఆటో కార్మికులు వివిధ గ్రామాలకు వెళ్లే ఆటోలు అక్కడ లైన్ పెట్టుకోవడం జరుగుతుంది అక్కడ ఉన్న షాప్ యజ మానులు మాకు ఇబ్బంది అవుతుందని ఇక్కడ ఆటోలు పెట్టొద్దని ఆటో కార్మికులకు ఇబ్బందులు పెడుతున్నారు వారు రోజు ఆటో నడిపిస్తే తప్ప కుటుంబం గడవని పరిస్థితి అందరికీ తెలిసిన పరిస్థితే కాబట్టి ఆటో కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆటో స్టాండ్ ఏర్పాటు చేసి వారికి అండగా నిలవాలని సర్కిల్ ఇన్స్ గారికి విషయం తెలపడంతో షాప్ యజమాన్యాలతో మాట్లాడి ఎవరికి ఇబ్బంది కాకుండా సమస్య పరిష్కరించినందుకు సీఐ శ్రీనివాస్ రెడ్డి కి ధన్యవాదాలు కార్మికులకు ఏదైనా సమస్యలు వస్తే తమరు దగ్గరికి వస్తే పరిష్కారం చేస్తామని అండగా ఉంటామని తెలుపడం జరిగింది.కార్యక్రమంలో సిఐటియు ఆటో యూనియన్ కార్మికులు రాజు అంజాగౌడ్ ఇస్మాయిల్ ఇర్ఫాన్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాలలో ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరణ

చేర్యాల,డిసెంబర్31

సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణ పాత బస్టాండ్ ప్రాంతంలో ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి ఆముదాల రంజిత్ రెడ్డి జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి పోరాటాల వేగుచుక్క భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్.ఎఫ్.ఐ 1970 సంవత్సరంలోని కేరళలోని త్రివేంద్ర నగరంలో స్వాతంత్రం,ప్రజాస్వామ్యం,సోషలిజం లక్ష్యాలతో,"అధ్యయనం-పోరాటం" నినాదంతో డిసెంబర్ 29,30,31 తేదీలలో 8 మందితో ఏర్పడి నేడు దేశంలోనే 30 లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఆవిర్భవించిందనీ అన్నారు.అలాగే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ కూడా తాగుబోతులకి మంత్రిని కేటాయిస్తారు తప్ప విద్యాశాఖ కి మంత్రి లేకపోవడం చాలా సిగ్గుచేటు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.తక్షణమే తెలంగాణ రాష్ట్రంలోని విద్యాశాఖ మంత్రిని నియమించి,పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్,ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేసి,సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మైసంపల్లి రాహుల్,తాడూరి భరత్ కుమార్,డివిజన్ నాయకులు కర్రోల లెనిన్ రాజ్,ఎర్ర బోస్ ఆదిత్య,పాకనాటి సంజయ్,అమూల్య,జ్యోతి,రమ్య,ఆకాంక్ష,అర్చన,శిరీష,తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక అక్షరాస్యత పై మహిళలు పట్టు సాధించాలి

**- డిపిఎం ఉసిరిపాటి సుబ్బారావు.**





రేపల్లె ఆర్థిక అక్షరాస్యతపై శిక్షణ తరగతులు రేపల్లె పట్టడం లోని స్థానిక మండల మహిళా సమాఖ్య భవనం నందు ఆదివారం జరిగింది. ఆర్థిక క్రమశిక్షణపై అక్షరాస్యతపై శిక్షణా కార్యక్రమాన్ని డిపిఎం ఉసిరిపాటి సుబ్బారావు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం రేపల్లె నియోజకవర్గం, వేమూరు నియోజకవర్గంలోని అన్ని సంఘాలకు ఆర్థిక పరమైనటువంటి అక్షరాస్యత పైన సంఘాలకు శిక్షణ ఇవ్వాలని, అలాంటి వారికి ఎటువంటి రుణాలు అయినా బ్యాంకులో గాని, శ్రీనిధిలో తీసుకోవాలని ఎట్టి పరిస్థితుల్లో కూడా బయటికి వెళ్ళకూడదని అప్పుల బారిన పడకుండా స్వయం సహాయక సంఘ సభ్యులు అందరూ కూడా మరి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అవగాహన లేని కొంతమంది స్వయం సహాయక సంఘాల సభ్యులే ప్రైవేటు రుణాలకు వెళ్లి అధిక వడ్డీలు అత్తలేక ప్రైవేట్ ఏజెంట్ల చేతిలో బలవుతూ కుటుంబాలు చిన్న బిన్న మౌతు పచ్చని కుటుంబాలు సర్వనాశనం అవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అవసరాలకు తగ్గట్టుగా బ్యాంకు రుణాలు మంజూరు చేస్తారని, ఆ సంఘ సభ్యులు యొక్క పెన్షన్స్ గాని, సీఎం కేజీబీవీ పథకాలను కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధి దారునికి అందేలా ప్రయత్నం చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు లింకేజ్ లక్ష్మణాచారి పాల్గొని శిక్షణ నిర్వహించడం జరిగింది. డిపిఎం ఫైనాన్స్ ఉసిరిపాటి సుబ్బారావు, స్థానిక ఏపిఎం గోపి, క్లస్టర్ స్థాయి సీసీలు, దున్న ఆనంద్, ఎం. లక్ష్మీ సోమేశ్వరి, ఎస్ పూర్ణ, మహమ్మద్ నూరిన్ ఇస్సా , ఎం. ఎస్. ఏ. పి. ప్రసన్న పాల్గొనడం జరిగింది.

# పద్మశాలి ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక ...

**-అధ్యక్షునిగా తిరువీధుల నాగేశ్వరరావు ... ప్రధాన కార్యదర్శిగా బిట్రా వెంకట సుబ్బారావు..**



తెనాలి... జిల్లా ఇంచార్జ్

తెనాలి పద్మశాలి ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ అధ్యక్షునిగా తిరువీధుల నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. స్థానిక రామలింగేశ్వరపేటలోని పద్మశాలి ఉద్యోగుల సంక్షేమ సంఘ కార్యాలయంలో రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుద్దంటి వెంకట శివరామకృష్ణ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ నియామకం, క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. నూతన అధ్యక్షులుగా తిరువీధుల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా బిట్రావెంకట సుబ్బారావు, కోశాధికారిగా పడవలశివయ్య , ఉపాధ్యక్షులుగా అందెబాలచంద్రమౌళి , కౌతరపు శ్రీనివాసరావు, చిట్యాలజ్యోతి, సహాయ కార్యదర్శులుగా కందుల శ్రీనివాసరావు కోసం వీర మోహన్ రావు ఎన్ వి ఎస్ ఎన్ బిప్రసాదరావు పీ లక్ష్మి కుమారి , కార్యవర్గ సభ్యులుగా కౌతరపు రామచంద్రరావు, మాచర్ల లీలా శ్రీనివాసమూర్తి , చింపిరి శివశంకర్ , మాచర్ల వరప్రసాదరావు, జొన్నాదుల శ్రీనివాసరావు, ఆరికాటి బాలసుబ్రమణ్యం , కొర్నిపాటి నారాయణరావు, కాజ నారాయణరావు, తిరువీధుల రమేష్ బాబు, మాచర్ల వెంకటేశ్వరరావు, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా గుద్దంటి వెంకటశివరామకృష్ణ, గొట్టుముక్కలసుబ్బారావు లను కమిటీ ఆమోదించడం జరిగిందని వారు తెలిపారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన తిరువీధుల నాగేశ్వరరావు మాట్లాడుతూ పద్మశాలి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని , ప్రతినెల సమావేశము నిర్వహించి వారికి అవసరమైన సేవలను అందిస్తామన్నారు. అదేవిధంగా రాష్ట్ర కార్యవర్గానికి కూడా తమ వంతు సహాయ సహకారాన్ని అందిస్తామనీ ఆయన తెలిపారు.అనంతరం పద్మశాలి ఉద్యోగుల క్యాలెండర్ ను పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరామకృష్ణ నూతన కార్యవర్గం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు పద్మశాలి సంఘీయులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాములను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



నంద్యాల, డిసెంబర్ 30 :-

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా పట్టణంలోని టేక్కే మార్కెట్ యార్డ్‌లో ఉన్న ఈవీఎంలను భద్రపరిచిన గోదాములను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాముల వద్ద ఏర్పాటు చేసిన సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి చేపట్టిన రక్షణ చర్యలు, భద్రతా ప్రమాణాలు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సక్రమంగా అమలవుతున్నాయా లేదా అన్న విషయాన్ని ఆమె సమగ్రంగా సమీక్షించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేసి తనిఖీలను అధికారికంగా నమోదు చేశారు. ఈవీఎంల భద్రత అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, గోదాముల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. భద్రతా విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు కొనసాగించాలని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు ఆమె స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. డిఆర్ఓ రామునాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, తాసిల్దార్ సత్య శ్రీనివాసులు, ఎలక్షన్ డీటీ మనోహర్ కలెక్టర్ వెంట వున్నారు. అలాగే రాజకీయ పార్టీల తరపున ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుంచి సయ్యద్ రియాజ్ భాష, టిడిపి నుంచి శివరామిరెడ్డి, వైయస్సార్సీపి నుంచి సాయిరాం రెడ్డి, బిజెపి నుంచి కే చంద్రశేఖర్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి ప్రదీప్, సిపిఐ నుంచి నరసింహులు తదితర పార్టీ ప్రతినిధులు హాజరై పర్యవేక్షణలో పాల్గొన్నారు.

# జనసేన పార్టీ కార్యాలయంలో ఆత్మీయ సమావేశం.

**కోడుమూరు నియోజవర్గం సమన్వయకర్త ఆకే పోగు రాంబాబు పాల్గొనడం జరిగింది**




కోడుమూరు

కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గంలో సి.బెళగల్ మండల కేంద్రంలో జనసేన పార్టీ శ్రేణులతో జనసేనపార్టీ నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ ఆకెపోగు రాంబాబు గారు ముఖ్య సమావేశం జనసేన పార్టీ సి.బెళగల్ కార్యాలయంలో నిర్వహించారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆశయాలు ,జనసేన పార్టీ సిద్ధాంతాలు జనసేన పార్టీ కోడుమూరు నియోజకవర్గం బలోపిత దిశగా జనసైనికులు కలిసి మెలిసి ససి. బెళగల్ మండలంలో అన్ని గ్రామాలలో పార్టీ బలోపితం కొరకు జనసైనికులు పాటుపడాలని వారు అభిప్రాయపడ్డారు. అదేవిధంగా కూటమి జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులతో ఐక్యంగా ఉంటూ కూటమిని బలోపిత దిశగా బలపితం చేసే విధంగా పాటుపడాలని తెలియజేయడం జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ఏర్పాటైన ఈ సమావేశం లో పార్టీ వార్డులు, గ్రామస్థాయిలో బలోపేతం, కమిటీలు ఏర్పాటు మరియు క్రియాశీలక సభ్యత్వ నమోదు తదితర అంశాలు చర్చకు వచ్చినట్లు రాంబాబు గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ బెళగల్ మండలం నాయకులు శ్రీ దస్తగిరి గారు శ్రీ వెంకటేష్ గారు శ్రీ మధు గారు శ్రీ కృష్ణ గారు . కర్నూలు మండల నాయకులు శ్రీ బాలాజీ శ్రీ రఘు గారు బద్రి గారు ఉపేంద్ర గారు ఆనంద్ గారు శ్రీ గిడ్డయ్య గారు గూడూరు మండల నాయకులు శ్రీ రఘునాథ్ గారు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు జనసైనికులు పాల్గొని అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

# పత్తికొండ నుండి విజయవాడకు బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలి

**-ఆర్టీసీ ఎండి కి యువ స్పందన వినతి....**



పత్తికొండ

పత్తికొండ:పత్తికొండ డిపో నుండి విజయవాడ మరియు శ్రీశైలానికి కొత్త సర్వీసు ఏర్పాటు చేయాలని పత్తికొండ యువ స్పందన ఉపాధ్యక్షుడు లక్ష్మన్న, సెక్రటరీ నాగరాజు కోరారు. బుధవారం పత్తికొండ బస్టాండ్ ను పరిశీలించేందుకు వచ్చిన ఏపీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావుకు నూతన సర్వీసులు ఏర్పాటు చేయాలని యువ స్పందన సొసైటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పత్తికొండ డివిజన్ ప్రాంతం చుట్టుపక్కల నుండి విజయవాడకు మరియు శ్రీశైలానికి చాలామంది ప్రజలు, విద్యార్థులు, కూలీలు వెళ్లి వస్తుంటారని తెలిపారు. అలాగే కడప, బ్రహ్మంగారి మఠం ప్రాంతాలకు భక్తులు వెళ్లి వస్తున్నారని అన్నారు. పత్తికొండ డిపో నుండి సుదూర ప్రాంతాలకు బస్సులు లేనందువలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పత్తికొండ డిపో నుండి పాత బస్సులను నడపడం వల్ల డ్రైవర్, కండక్టర్ తో పాటు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పత్తికొండ నుండి విజయవాడ, శ్రీశైలం మరియు బ్రహ్మంగారిమఠం శ్రీశైలం ప్రాంతాలకు కొత్త సర్వీస్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ స్పందన సొసైటీ సభ్యులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు?

# ప్రతి మద్యం దుకాణదారుడు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారానే స్కాన్ చేసి అమ్మకాలు జరపాలి..

**- బాపట్ల జిల్లా ఎక్సైజ్ అధికారి డాక్టర్ నరేష్ కుమార్.**

రేపల్లె

బాపట్ల జిల్లా ప్రోహిబిషన్ అండ్.ఎక్సైజ్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్.. నరేష్ కుమార్ అసిస్టెంట్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ సూపరిడెంట్ బి.. వెంకటేశ్వర్లు నగరం ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖిలలో భాగంగా స్టేషన్ లో వున్న రికార్డ్ లను పరిశీలించారు. పెండింగ్ ఇన్వెస్టిగేషన్ పెండింగ్ ట్రయిల్ కేసు లను విచారించి పెండింగ్ లో ఉన్నా కేసులకు చార్జ్ షీట్ దాఖలు. చేయమని ఆదేశించారు.

అదే విధంగా వచ్చేది పండగ సీజన్ కాబట్టి ప్రతి. స్టేషన్ పరిధిలో ఎటువంటి ఎక్సైజ్ నేరాలు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత ఉందన్నారు. న్యూ ఇయర్ సందర్భంగా షాపు లు క్లోజ్ చేసే సమయాన్ని రాత్రి10 నుండి 12.00 గంటల వరకు కు పెంచారని ఈ విషయాన్నీ లైసెన్సీలకు తెలియజేయవలసిందిగా సిబ్బంది ని అంతే కాకుండాఐ హాట్స్పాట్, ఎక్సైజ్ ఐ యాప్ లను విధిగా వెయ్యాలని, ఎమ్మార్పీ. ఉల్లంఘనలు జరగకుండా చూసుకోవాలని, డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించాలని ప్రతి బాటిల్ ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా స్కాన్ చేసిన తర్వాత మాత్రమే అమ్మేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా సిబ్బంది నిరంతరం ఎక్సైజ్ నేరాల పై నిఘా ఉంచాలని ఆదేశించారు... ఈ కార్యక్రమాలు ఎక్సైజ్ సిఐ శ్రీరాం ప్రసాద్ స్టేషన్ సిబ్బంది ఎస్సై పాల్గొన్నారు

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ తిరుమల వెంకటసాయిదేవాలయంలో ప్రత్యేక పూజలు

**- నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి**





ఎమ్మిగనూరు డిసెంబర్ 30

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని, ఎమ్మిగనూరు పట్టణంలోని అన్నమయ్య సర్కిల్ సమీపంలో ఉన్న శ్రీ తిరుమల వెంకట సాయి దేవాలయాన్ని ఎమ్మిగనూరునియోజకవర్గ ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డిసందర్శించి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి దేవుని ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలుతెలియజేస్తూ,ప్రజలందరికీఆయురారోగ్యాలు, శాంతి, సుఖసంతోషాలు కలగాలనిఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ల చంద్రశేఖర్ పట్టణ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దృష్టిహీన ఉద్యోగుల సంఘంనూతనక్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే.బీవీజయనాగేశ్వర్ రెడ్డి







ఎమ్మిగనూరు డిసెంబర్ 30

ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి దృష్టిహీన ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, దృష్టిహీనులు సమాజంలో స్వయం ఆధారంగా ముందుకు సాగుతూ, ప్రతిభతో పాటు కష్టపడి పనిచేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తోందని, ప్రభుత్వం ఎల్లప్పుడూ వారి అభ్యున్నతికి తోడ్పాటుగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈకార్యక్రమంలో పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ల చంద్రశేఖర్ దృష్టిహీన ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.